ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Phone: Editorial — 74005
Office — 75244

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఉదయం
Regd. A-389

111412

ఆంధ్రభూమి చందా రేట్లు

	ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
	రు.	రు.	రు.
సంవత్సరానికి	33-00	33-00	40-00
అర్ధ సంవత్సరానికి	16-50	17-50	21-00
మూడు నెలలకు	8-25	9-25	11-00
ఒక నెలకు	2-75	—	—

ఆంధ్రభూమి ప్రకటనరేట్లు

క్లాసిఫైడ్ 249 సెం.మీ. వరకు సెం.మీ. 1కి	1-60
కంటార్టు 250 సెం.మీ. 12 నెలలకు ...	1-20
కంపెనీ. సెండర్లు, కోర్టు నోటీసులు సెం.మీ ...	2-40
కంపెనీ అర్థవార్షికోపన్యాసాలు సెం.మీ. ...	1-60

వివరాలకు
అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి"
సికిందరాబాద్ (ఆం. ప్ర.)

సంపుటి 6 ; సంచిక 177 ★ సికిందరాబాద్ 1-4-1966 శుక్రవారం ★ 4 పేజీలు: 8 పైసలు

త్వరలో స్వయం సమృద్ధి సాధనకు వీలైనంత సహాయం అవసరం

న్యూయార్క్‌లో ఋణదాతలకు ప్రధాని ఇందిరాగాంధీ విజ్ఞప్తి

మిత్రదేశాల తోడ్పాటుతో ఆహార కొరత నివారించగలమని ఆశాభావం

న్యూయార్క్, మార్చి 31 (పి టి ఐ)

మరీ తక్కువ సహాయాన్నిచ్చి, ఏ లక్ష్యంతో ఆ సహాయం అందజేస్తున్నారో దానినే విఫలం చేయడానికిబదులు, వీలైనంత త్వరలో స్వయంసమృద్ధిని సాధించగలిగినంత ఉదారంగా ఇండియాకు సహాయమివ్వాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నిన్న ఋణదాతలకు సలహా ఇచ్చారు.

శ్రీమతి గాంధీ తమ ప్రసంగంలో ఇండియా ఈవారెదుర్కొంటున్న అహార కొరత ఆర్థిక ఇబ్బందులతోబాటు అనేక విషయాలనుగురించి సుదీర్ఘంగా మాట్లాడారు. ఈ దశలో ఇండియాకు భారీ యెత్తున విదేశసహాయం లభించడం అవసరమని అన్నారు.

పెక్కు దేశాలు అందులో ప్రత్యేకించి అమెరికా అందజేస్తున్న సహాయంతో "ఇండియాలో కడుపునిండా తిండి పెట్టడం సాధ్యమవుతోందనే అభిప్రాయం ఏర్పడుతోంది" అని ప్రధాని ఇక్కడ అన్నారు.

న్యూయార్కులో పారిశ్రామికులు, వాల్ స్ట్రీట్ పెట్టుబడిదారులు ఏర్పాటుచేసిన విందులో మాట్లాడుతూ భారతప్రధాని ఇలా అన్నారు. "ఈకరువు నుండి మేము దీర్ఘకాలికమైన తప్పనిసరిఅయిన గుణపాఠాన్ని నేర్చుకున్నాము. దాని ఫలితంగానే ఇండియాలో గత పంచవర్ష సాహసోపేతమైన, నూతన వ్యవసాయ విధానం రూపొందించాము. భారత వ్యవసాయ రంగాన్ని పీడిస్తున్న మూలసమస్యలను వీలైనంత తక్కువ వ్యవధిలో పరిష్కరించి, ఆధునిక వ్యవసాయ వ్యవస్థను నెలకొల్పడమే మా ప్రధానలక్ష్యం"

ఇండియా కాలుగవపంచవర్ష ప్రణాళిక లక్ష్యాలను వివరిస్తూ ఆమె యిలా అన్నారు: వచ్చే పదిపన్నెండేళ్ల కాలంలో కాలుగవ పంచవర్ష ప్రణాళిక తొలి మైలురాయివంటిది. ఈదశాబ్ద కాలంలో మా భారతదేశాన్ని అన్నివిధాల స్వయం సమృద్ధికల జాతిగా రూపొందించడమే మా లక్ష్యం.

ఈపదేళ్లు భారత ప్రజలకేకాక ప్రపంచంలోని ఇతర దేశాలకు చెందిన వారి మిత్రులకుకూడా చాలా కీలకమైన సమయం.

మొత్తంమీదచూసినప్పుడు ఇదివరకు మాకు చాలా ఉదారంగానే సహాయం లభించినది. కాని నిన్నటినిబట్టి చూస్తే ఇతర దేశాలకన్న ఇండియాకు లభించిన సహాయం చాలా స్వల్పం."

ఇండియాలో ఇంకా ఎక్కువ మొత్తాలలో విదేశాలవారు పెట్టుబడులు పెట్టాలని విజ్ఞప్తిచేస్తూ ప్రధానిఇలాఅన్నారు: పశ్చిమప్రపంచంలోని పారిశ్రామికాభివృద్ధి చెందిన దేశాలు ఇతరదేశాల సరుకులు తమ దేశాలకు విరివిగా దిగుమతి కావడానికి అంగీకరించాలి.

న్యూయార్కులో ఇందిరాగాంధీకి స్వాగతం

న్యూయార్క్, మార్చి 31 (రాయిటర్) ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ మూడురోజులు గడపడానికిగాను వాషింగ్‌టన్ నుండి నిన్న ఇక్కడికి వచ్చారు.

విమానాశ్రయంలో నగర మేయర్ (శ్రీ అబ్రహం డేవ్, నగర అధికారులు ఆమెకు స్వాగతం చెప్పారు.

సుమారు రెండు వందల మంది ప్రజలు కరతాళధ్వనులుచేసి ఆమెకు స్వాగతం చెప్పారు.

లింకన్ సెంటర్‌లో జరిగిన అధికార స్వాగతోత్సవాలను లింకన్ సెంటర్ బోర్డు చైర్మన్ జాన్ డి. రాక్‌ఫెల్లర్ సెంటర్ అధ్యక్షుడు విల్లియమ్‌మామన్ నిర్వహించారు.

తరువాత శ్రీమతి ఇందిర ఆ సెంటర్‌లోని కొన్ని భవనాలనుచూచి అధికార స్వాగత సంఘం సభ్యులతో మధ్యాహ్న భోజనం చేశారు.

ఒక చోట ఉత్సాహవంతులైన బడిపిల్లలుపోలీసులు నిర్మించినవడిని త్రెంచుకొని ముందుకు పరుగెత్తుకొని వచ్చారు కాని పోలీసులు వారిని రెండ వదడివద్ద అపివేశారు. అయినావారు శ్రీమతి గాంధీకి 50అడుగుల దగ్గరవరకు రాగలిగారు.

ఫొటోగ్రాఫర్ల పట్ల ప్రధాని చికాకు

శ్రీమతి గాంధీ భారతీయ చేతివస్తువులను ప్రదర్శించే టన్‌టానాపాప్‌కు వెళ్లినప్పుడు ఫొటోగ్రాఫర్లు ఆమెను విడవకుండా వెంటాడి లెక్కలేకుండా ఫోటోలు తీయడం ఆమెకు చికాకుకలిగించినది. తమ సహాయకుడిని పిలిచి ఫోటోగ్రాఫర్లనునిలిపి వేయవలసినదిగా ఆమె ఆదేశించారు. మాము దుకాణం చూడదలచుకున్నామన్నారు.

ఆ దుకాణంలో ఆమె దిగుమతిదార్లు డిజైనర్లు దుకాణం నిర్వాహకులతో తనిరు సేవించారు.

ఫొటోగ్రాఫర్లు మెట్లవద్దనే ఉండిపోయారు.

ఆమె దుకాణంవద్దకు వచ్చినప్పుడు అక్కడ ప్రోగై ఉన్న కొన్ని వందల మంది "హల్లో మిసెస్ గాంధీ" అని హర్షధ్వనులు చేశారు. ఆమె కొంచెంసేపు ఆగి బాలికలు నిర్మించినదడివరకు వెళ్లి దానికి దగ్గరలో ఉన్న వారిలో పలువురితో మాట్లాడారు. వీరిలో చాలామంది స్త్రీలే.

నాట్యమాడని ప్రధాని

వాషింగ్‌టన్, మార్చి 31 (రాయిటర్) పోలిమాతరాడు వైట్ హౌస్‌లో ప్రెసిడెంట్ జాన్సన్ ఇచ్చిన విందు అనంతరం అతిథులందరూ నాట్యమాడుతుంటే శ్రీమతి ఇందిరాగాంధీ మాత్రం అందుకు నిరాకరించారు.

తేను నాట్యమాడటంమా దేశస్థులు హర్షించరు.

కాలేజీలో ఉన్న రోజులలో తాను నాట్యం చేసినప్పటికీ ఇప్పుడు చేయదలంచుకోలేదని ఆమె విలేఖరులతో అన్నారు.

950 స్థానాలలో ఎస్. ఎస్. పి. పోటీ

న్యూఢిల్లీ, మార్చి 31

1937 లో జరగనున్న సాధారణ ఎన్నికల్లో 150 లోక్ సభ స్థానాలకు 800 అసెంబ్లీ స్థానాలకు సంయుక్త సోషలిస్టు పార్టీ తమ అభ్యర్థుల్ని నిలబెట్టుతుందని అత్యధిక స్థానాలకు నిలబడదలచే ప్రతిపక్షాలవారితో ఎన్నికలపొత్తు కలుపుకోటానికి సహకారాన్ని అందచేయటానికి నిశ్చయించింది. ఆ పార్టీకి చెందిన ప్రముఖులొకరు తెలియజేశారు.

అత్యవసర పరిస్థితిని కొనసాగించటంలో కాంగ్రెస్ ప్రతిపక్షాలకు తీరని అన్యాయం చేస్తున్నదని, దేశరక్షణ నిబంధనల చట్టాన్ని రద్దుచేయటంకోసం ప్రభుత్వంతో పోరాడే ఏ పక్షానికైనా తాము హృదయ పూర్వకంగా చేయూత నివ్వటానికి నిశ్చయించామని ఆయన వెల్లడించారు.

భార్యకుకూడా లభించని సాన్నిహిత్యం

హైదరాబాద్, మార్చి 31 యునైటెడ

గత 30 సంవత్సరాల తన వైవాహిక జీవితంలో ఎక్కువకాలం తాను భార్యతోగాకుండా కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్‌తో గడిపినట్టు కేంద్ర పౌర విమానాయానశాఖ మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడిక్కడ చమత్కరించారు.

నేడు జాతికి నాయకత్వం వహిస్తున్నవ్యక్తి సహచర్యంతో తామిలా పెరగడం తమ అదృష్టమని ఆయన అన్నారు.

శ్రీకామరాజ్ స్వదేశీయ నౌకాయాన రంగ ఉన్నతి గొప్పవాడుకాదని, సంవత్సరాల కృషి ఫలితంగా ఈవాడు జాతి భవితవ్యాన్ని రూపొందించగల స్థితికి రాగలిగారని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

నగర స్టేడియానికి లాల్ బహదూర్ పేరు

నామకరణోత్సవ సభలో స్వర్గీయ నాయకునికి కామరాజ్ ప్రభృతుల జోహార్లు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31

పతేమైదానవద్ద 40 లక్షల రూపాయలు వ్యయంతో నిర్మించిన స్పోర్ట్స్ స్టేడియంకు, స్వర్గీయ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి స్మారకచిహ్నంగా నేడు 'లాల్ బహదూర్ స్టేడియం' అని పేరు పెట్టారు.

ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, కేంద్ర మంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప ఉపన్యసించిన నామకరణోత్సవ సదస్సులో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్, స్పోర్ట్స్‌స్టేడియంకు లాల్ బహదూర్ స్టేడియం అని నామకరణం చేశారు.

స్వర్గీయ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి పేరుపెట్టిన దేశంలోని ప్రధాన ప్రజాసంస్థలలో ఇది ఒకటి.

ఈ స్టేడియంలో స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రి, ఆయన మరణానికి ఒకనెల క్రితం లక్నో నుండి ప్రజలు చేరిన బహిరంగ సభలో ఉపన్యసించారు. ఈ మైదానంలోనే స్వర్గీయ జవాహర్‌లాల్ నెహ్రూ, రాష్ట్రాలఏర్పాటువ్యవస్థ జరగాలని నూతన ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవం జరిపారు "విజయభూమి" అనేఅర్థంగల ఫతేమైదాన్ స్టేడియంకు లాల్ బహదూర్ స్టేడియం అని పేరు పెట్టాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించినందుకు శ్రీ కామరాజ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిస్తూ లాల్ బహదూర్ విజయానికి స్మృతిప్రతీక అన్నారు. దేశ విజయానికై ఆయన నిరవధికంగా పోరాడి ఈ లక్ష్యసాధనకై ప్రాణాలు అర్పించారు.

లాల్ బహదూర్ శాస్త్రి పదవి నిర్వహించేనాటి 18 నెలలుకాలం మాత్రమే జనవరికి, మనదేశ చరిత్రలో ఇది మిక్కిలి ప్రధానమైన సమయమని కాంగ్రెస్ అధ్యక్షుడు చెప్పారు ఆయన ఈ సమయంలోనే దేశం ఎదుర్కొనవలసి వచ్చిన పెక్కు క్లిష్టసమస్యలను పరిష్కరించారు. ఈ సమయంలోనే పాకిస్తాన్ మనపై దాడి జరిపింది.

భారతదేశానికి లాల్ బహదూర్ వాయకత్వం బలహీనమైనదనీ యుంటుందని పాకిస్తాన్ పొరబడి మనదేశంపై దాడిజరిపిందని శ్రీ కామరాజ్ చెప్పారు. చూడడానికి బలహీనంగా కనపడినప్పటికీ కార్యదీక్షలో శాస్త్రి వజ్రసంకల్పుడని వారుఅప్పుడుమాత్రమే గ్రహించారు. పాకిస్తాన్ దాడి జరిగిన విమ్మట మాత్రమే మన దేశప్రజలు కూడా శాస్త్రి వాయకత్వ పటిమను గుర్తించి దేశప్రజలు యావన్మంది ఒకే బాటపై నిలచి ఆయనకు బాసటగా నిలిచారు.

శాస్త్రికిగలతోడ్పాటులేని ధైర్యం, దృఢ సంకల్పబలం వల్లనే మనం పెక్కు కష్టాలను అధిగమించగలిగాము.

మహాత్మాగాంధి అనుగు శిష్యుడుగా లాల్ బహదూర్ శాస్త్రి ఆయన జీవితాంతంవరకు మన దేశంలోనేగాక, ప్రపంచ మంతటలోను శాంతిస్థాపనకై నిరవధికంగా పోరాడారని శ్రీ కామరాజ్ చెప్పారు. యావత్ప్రపంచంలోను శాంతి నెలకొంటేనేగాని భారతదేశంలో సుస్థిరమైన శాంతిని స్థాపించడం సాధ్యంకాదని ఆయన గుర్తించారు. క్లిష్టతర సమస్యలను పరిష్కరించుకొంటూ దేశం ప్రగతి పథంలో పురోగమించడానికి శాంతి నెలకొనడం మిక్కిలి అవసరమని ఆయన త్రికరణశుద్ధిగా విశ్వసించారు. ఉదాత్తమైన ఆశయాలతో లాల్ బహదూర్ శాస్త్రి, శాంతిదూతగా తాష్కెంటుకు వెళ్ళారు. దురదృష్టవశాత్తు భారత దేశం అనుగు పుత్రుణ్ణి కోల్పోయింది. ఆయన నిర్మించదలచుకొనిన ప్రపంచ శాంతి, క్రియారూపం పొందడానికి పూర్వమే లాల్ బహదూర్ శాస్త్రి అస్తమించారు.

ఇప్పుడు ప్రధాని కార్యక్షేత్రం శ్రీమతి ఇందిరాగాంధీ భుజస్కంధాలపై ఉన్నాయని శ్రీ కామరాజ్ చెప్పారు చేటి వార్తలవల్ల అమెరికా పర్యటనను విజయవంతంగా ముగించుకొని ఆమె స్వదేశానికి తిరిగివస్తున్నట్టు తెలుస్తుందని శ్రీ కామరాజ్ అన్నారు.

ఐదవ ఉక్కు ఫ్యాక్టరీకి స్థల నిర్ణయం

ప్రారంభంలో ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ పూర్వం లాల్ బహదూర్ శాస్త్రి ఐదవ ఉక్కు ఫ్యాక్టరి ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పబడుతుందని హామీని ఇచ్చారని, ప్రస్తుత ప్రధాని ఈ వాగ్దానాన్ని అమలుపరచగలరని తాను భావిస్తున్నానని చెప్పిన అంశాన్ని గురించి శ్రీ కామరాజ్ ప్రస్తావిస్తూ శ్రీమతి ఇందిరాగాంధీ

(మిగతా 2వ పేజీలో)

పబ్లిక్ అకౌంట్స్ సంఘం అధ్యక్షుడుగా శ్రీపిల్లలమర్రి ఎన్నిక

హైదరాబాద్, మార్చి 31 ఎఎన్ ఎస్

పబ్లిక్ అకౌంట్స్, అంచనాలు, హక్కులు హౌస్ కమిటీల సభ్యులు సత్వరంగా ఎన్నికైనట్టు నిన్న అసెంబ్లీలో డిప్యూటీ స్పీకర్ శ్రీ వి. కె. నాయక్ ప్రకటించారు. ఈ మూడు కమిటీల అధ్యక్ష పదవులకు ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. వెంకటేశ్వర్లు, డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు డిప్యూటీస్పీకర్ శ్రీ వి. కె. నాయక్ నియమితులైనారు. వివిధ మంత్రిత్వ శాఖల వినియోగదారుల సలహా సంఘాలలో ప్రాతినిధ్యం వహించడానికై సభ్యులపేర్లను ఆయన ప్రకటించారు.

పార్లమెంటులో అల్లరి సంఘటనల నివారణ

ముమ్మందు గైకొనవలసిన చర్యలపై ప్రభుత్వ ప్రతిపక్షాలమధ్య అభిప్రాయభేదాలు

న్యూఢిల్లీ, మార్చి 31 (పి. టి ఐ)

లోక్‌సభ సమావేశాన్ని నిన్న మధ్యలోనే ఆపివేసి వాయిదా వేయవలసి రావడానికి కల సంఘటనలు మళ్ళీ జరగకుండా చూడడానికి అనుసరించవలసిన మార్గాలను పరిశీలించేనిమిత్తం స్పీకర్ నేడు ఏర్పాటు చేసిన వివిధ పార్టీల నాయకుల సమావేశంలో ప్రతినిధులు ఎట్టి అంగీకారానికి రాలేకపోయారు.

పార్లమెంటులో నిన్న కొంతమంది సభ్యుల ప్రవర్తన సభా మర్యాదలకు అనుగుణంగా లేదని ఎస్. ఎస్. పి. తప్ప మిగతా పక్షాల ప్రతినిధులు అంగీకరించారు.

డాక్టర్ లోహియా తమపక్ష సభ్యుల చర్యను సమర్థించినట్టు తెలుస్తున్నది.

ఈ విషయంపై స్పీకర్ భవనంలో నేడు రెండుసార్లు సమావేశాలు జరిగాయి. ముందు జరిగిన సమావేశానికి ఎస్.ఎ" పి. ప్రతినిధులను ఆహ్వానించలేదు. కాని హిరేన్ ముఖర్జీ (కమ్యూ) గట్టిగా కోరినమీదట రెండవ సమావేశానికి ఎస్,ఎస్ పి ప్రతినిధులను ఆహ్వానించారు.

స్పీకర్ సమావేశ పరిచినప్పటికి సభ నుండి వెళ్ళడానికి నిరాకరించిన ముగ్గురు ఎస్ ఎస్.పి సభ్యుల విషయంలో ఏమి చేయాలనే దానిని స్పీకరుకు వదలివేసే యాంత్రిక స్థానంగా అంగీకరించడం జరిగింది.

అన్ని పక్షాల చీఫ్ విప్పులు తరచు సమావేశాలు కావాలనే మనాసి సూచనను ప్రభుత్వం పరిశీలించవచ్చని తెలుస్తున్నది

కాంగ్రెస్ ఆందోళన

నిన్న లోక్‌సభ సమావేశాన్ని వాయిదా వేయడానికి దారితీసిన అల్లరి సంఘటనలపట్ల నేడు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం అత్యవసర సమావేశం జరిపి ఆందోళన ప్రకటించినది.

భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడటానికి పార్టీ నాయకత్వం పెంటనే చర్యలు గైకొనాలని సభ్యులు కోరారు

నిన్న జరిగినటువంటి సంఘటనలు దేశంలో ప్రజాస్వామిక వ్యవస్థకు హాని కలిగిస్తాయని సభ్యులు అన్నారు.

సభ కార్యక్రమాలు క్రమశిక్షణాయుతంగా సాగిపోయేటట్టు చూడడానికి అఖిల పక్షసమావేశం ఏర్పాటుచేయాలని సభ్యులు సూచించారు. పార్టీ ఉపనాయకుడు శ్రీ ఎస్. ఎమ్ జోషీ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

చంద్రమండలానికి మరో సోవియట్ వ్యోమనౌక ప్రయోగం

మాస్కో, మార్చి 31 రాయిటర్

కొద్దివారాలక్రితంచంద్రమండలంపై కెమ్మదిగా దిగిన లోడ్ నౌకవంటి మరొకదానికి నౌకను(లూనా-10)రష్యా నేడు ప్రయోగించినది.

కొన్నివస్తువుల దిగుమతి కోటాల హెచ్చింపు

దిగుమతి నిషేధించిన వస్తువులు

న్యూఢిల్లీ, మార్చి 31 (యు.ఎన్ ఐ

పారిశ్రామికోత్పత్తి అభివృద్ధి వేగాన్ని హెచ్చించే ఉద్దేశంతో నడలించిన దిగుమతి విధానాన్ని ప్రభుత్వంనిన్న ప్రకటించినది.

విదేశమారకం కొరత దృష్ట్యా మొత్తంమీద దిగుమతులు వీలైనంత తక్కువగా ఉండేటట్లు చేయడానికే ఈ విధానమైనప్పటికీ అత్యవసర వస్తువుల కోటాలను హెచ్చించి అంతఅవసరంకాని వస్తువులను తగ్గించడమో పూర్తిగాతొలగించడమో చేశారు.

దిగుమతి కోటాలుపెంచిన వస్తువులు ఇవి;

బోల్టు, చర్మాలు చర్మాలకు శుద్ధి పరచే రసాయనాలు కాపీపుస్తకాలు, పుస్తకాలు, ఎక్స్‌రే ఫిల్ములు మందులు, ఔషధాలు, శాస్త్ర శస్త్ర చికిత్సాపరికరాలు, పళ్ళుకట్టడానికి వాడబడే సామగ్రి, శ్రవణయంత్రం బ్యాటరీలు సంకేతానికోసం పరికరాలు (రబ్బరుది) ముద్రణాయంత్రాలవిడిభాగాలు, డీజిల్ ఇంజన్ల విడిభాగాలు, ట్రాక్టర్లు స్టూడియో ఎలక్ట్రిక్ బల్బులు, ప్రొజెక్టరు ల్యాంపులు.

దిగుమతి పూర్తిగా నిషేధించిన వస్తువులు ఇవి: పెట్రోలు గ్యాస్ తీరవాయిల్‌తో నడిచేయింజన్ల విడిభాగాలు పైప్ రెటర్ భాగాలు, పైర్లు, ట్యూబులు మోటారు సైకిళ్లు స్కూటర్లు విడిభాగాలు కంటర్లాలు తయారుచేసే పరికరాలు.

రాష్ట్ర ప్రభుత్వ సమాచార శాఖ సమర్పించు
సోవియట్ చలన చిత్రోత్సవాలు
ఏప్రిల్ 1వ తేదీ మొదలు 7వ తేదీ వరకు
ఏప్రిల్ 1వ తేదీ కార్యక్రమం
1. "తాష్కెంట్ సమావేశం"
2. "సైనికుని తండ్రి"
కమల్ టాకీస్‌లో
సాయంత్రం 6-30 గంటలు రాత్రి 9-30 గంటలు
సాయంత్రం 6గంటలకు ప్రారంభోత్సవం జరుపుటకు
ఆంధ్రప్రదేశ్ గవర్నర్
శ్రీ పట్టం ఎ. తానుపిళ్ళై
దయతో అంగీకరించారు
కార్యక్రమం వేళలలోమార్పును ఆహ్వానితులుగుర్తించ ప్రార్థన
నేటి సాయంత్రం 6-30 గంటల ఆటకు టిక్కెట్లు లేవు
రాత్రి 9-30గంటల ఆటకు రు. 2-00, 1-00, 0-50
టిక్కెట్లు థియేటరువద్ద అమ్మబడును
టి. రామచంద్రరావు
డైరెక్టర్

Panama 20 CIGARETTES
అనేక విధముల మొదటిది!
పనామా సిగరెట్
హాయిని గొలిపే, సువాసితమైన పొగ నిచ్చుటకు ఏరికోసిన వర్జీనియా పొగాకులతో మిశ్రమించబడిన పనామా లక్షలాది జనుల ఎన్నికకు మొదటిది.
ధరకశేషమంతటా అత్యధికంగా అమ్మబడే ఆ తరగతి బ్రాండ్ లలో పనామా యొక్క స్థానము మొదటిది.
ఆకర్షకమవుతూన్న ప్రజాదరణతో దేశములో చాలా భాగములందు పనామా అందుకున్న స్థానం ముమ్మాటికీ మొదటిది.
ఈనాడు ప్రాముఖ్యతకు వచ్చిన 20 సిగరెట్లుండే ప్యాకెట్టను 30 ఏండ్లకు పైగానే అమలులోకి తెచ్చుటలో పనామా బ్రాండ్ (మొదటిది
GOLDEN TOBACCO COMPANY PRIVATE LTD.
గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-56.
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ.
(ET(P)-651 The Greaves Agency.)

నీతి తప్పిన మంత్రులను ఎగతాళి పట్టిస్తూ జకార్తాలో ప్రదర్శనలు

జకార్తా, మార్చి 31 (ఎ.పి.)

అవినీతికి పాల్పడుతున్న నాయకులను అవహేళన చేస్తూ వేలాది విద్యార్థులు నేడు జకార్తా వీధులలో ప్రదర్శనలు జరిపారు.

చాలా కాలంగా మరుగునపడిన రాజ్యాంగాన్ని తిరిగి వెలుగులోకి తీసుకు వచ్చి దానిని కచ్చితంగా పాటించాలని విద్యార్థులు నినాదాలు చేసారు.

కొందరు మంత్రుల భార్యలను, ఉంపుడు కత్తెలను అనుకరిస్తూ విద్యార్థినులు అలంకరణలను చేసుకుని ఊరేగింపులో పాల్గొన్నారు.

ప్రెసిడెంట్ సుకర్నో నిన్నపర్యటన చేసిన నూతన మంత్రివర్గం ప్రజలకోర్కెలకు ఇంకా అనుగుణంగా లేదని విద్యార్థులు విమర్శించారు.

ఉక్కు శిరస్త్రాణాలు ధరించి పోలీసులు ఒకచోట ప్రదర్శకులను అటకాయించారుగాని సుడక్కు తప్పుకుని ఊరేగింపును ముందుకు సాగనివ్వవలసి వచ్చింది.

సాయుధ దుండగులు కాశ్మీర్‌లోకి వస్తున్నారనే వార్తల ఖండన

న్యూఢిల్లీ, మార్చి 31 (పి టి ఐ)

యుద్ధ విరమణ రేఖని ఉల్లంఘించి సాయుధ విప్లవాలు, కాశ్మీర్‌లోకి చొచ్చుకు వస్తున్నారని కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలను కాశ్మీర్ హోమ్ మంత్రి శ్రీ డి పి, ధార్ ఖండించారు

కెనడాలోని భారత హైకమిషనర్ బ్రెజిల్‌కు మార్పు

న్యూఢిల్లీ, మార్చి 31 (పి.టి ఐ)

కెనడాలోని భారత హైకమిషనర్ శ్రీ విజయ్‌కృష్ణ ఆచార్యను బ్రెజిల్ లో భారత రాయబారిగా నియమించారు.

శ్రీ ఆచార్య తన పదవీ కాలాన్ని జూలై నెలలో స్వీకరించవచ్చు.

పంచాంగం

శుక్రవారం, 1 ఏప్రిల్

శ్రీప్రజోత్పత్తి శాంద్రమాన పరాభవ సంవత్సర చైత్ర శుక్ల దశమి ఉదయం గం. 8-57 నిం॥ వరకు తదుపరి ఏకాదశి (మర్నాటి ఉదయం) గం. 6-01 నిం॥ వరకు. తర్వాత ద్వాదశి పుష్యమి ఉదయం గం. 7-27 నిం॥ వరకు. తరువాత ఆశ్లేష రాత్రి (తెల్లవారుజామున) గం. 5-18 నిం॥ వరకు తర్వాత మఘ. వర్జ్యం సాయంత్రం గం. 7-06 నిం॥ నుండి గం. 8-33 నిం॥ వరకు

దినమంతయు సర్వసాధారణముగా శుభము. దయము కొత్త వ్యాపారములను ప్రారంభించుటకూ, స్పెక్యులేషన్‌కూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ గృహ వసతియందు మార్పులకూ, గృహములు భూములు కొనుగోలు చేయుటకూ శుభము

మధ్యాహ్న సాయం సమయములు బహిరంగ సభలకూ, స్పెక్యులేషన్‌కూ, వ్యాపారపు ఒప్పందములకూ ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ బంధుమిత్రుల నుండి సహాయాపేక్షకూ శుభము.

వ్యాపార రంగం: వెండి బంగారములు, ప్రత్తి జనవరి స్టాకులు పేర్లు ధర హెచ్చును. మూనెలు మూనెగింజలు యథాతథముగా మండును.

ఆంధ్రభూమి

శుక్రవారం, 1 ఏప్రిల్ 66

పరిమిత ప్రయోజనం

అమెరికా ప్రెసిడెంటు శ్రీ ప్రధానిఇందిర జరిపిన ముఖాముఖి చర్చలపర్యవసానంవల్ల ఇండో - అమెరికన్ సంబంధాలు మనకు కావలసిన విధంగా మారడానికి అవకాశం ఏర్పడిందో లేదో కాలక్రమేణ గాని తెలియదు. ఇటువంటి సమావేశాలగురించి మొదటో ఉత్సాహకరమైన వార్తలను ప్రసారం చేయడం, చర్చలు జయప్రదంగా కొనసాగాయని అందరూ ఉద్ఘాటించడం, పరిపాటి. రాజకీయంగా అదొక సంప్రదాయం. ప్రచార వార్తలదుమారాలు చల్లారాక, సంయుక్త ప్రకటనల పాఠాన్ని పావధానంగా పరిశీలించాక, అందులోని వాక్యాలకు వారివారి అన్వయాలు వెలువడిన తర్వాత, నికరమైన లాభం ఉన్నదో లేదో నిదానంగా తేలుతుంది.

ఐతే ఒకటి: శ్రీమతిగాంధీ, శ్రీ జాన్సన్ సమావేశం జరిగినందుకు సంతోషించవలసిందే నని, కొంత సత్ఫలితం వచ్చిందని, అంగీకరించి తీరాలి సద్యఃఫలితం యితోధికమైన ఆహార ధాన్యాల సరఫరా. 85 లక్షల టన్నుల ధాన్యమే కాక, యితర రకాల ఆహార పదార్థాలే కాక, ప్రత్తి, పొగాకు మొదలైన దినుసులను సైతం రూపాయిఖాతాపైన విక్రయించి సహాయం చేయడానికి జాన్సన్ తక్షణ సన్నాహాలు చేస్తున్నారు. ఆహార ధాన్యాలకు సంబంధించినంతవరకూ మన ప్రభుత్వం ఆశించిన మేరకు పూర్తిగా వస్తుందనేది రూఢమైంది. నెలవారీగా ఎప్పటికప్పుడు మంజూరు చేస్తామని, పి యల్. 480 కొత్త ఒడంబడిక గురించి ఆలోచిస్తామని, నిన్నటి వరకూ చెప్పి మన ప్రభుత్వాన్ని సందిగ్ధంలో నుంచినసితి ఇపుడు పోయింది. ఆహార సరఫరా నిరాఘాటంగా జరుగుతుంది.

అంతేకాదు: భారతదేశానికి ఉదారంగా ఆహార సహాయం చేయవలసిందని సంపన్న పశ్చిమ దేశాల ప్రభుత్వాలన్నింటికీ ప్రెసిడెంట్ జాన్సన్ పిలుపునిచ్చారు. ఇండియాలో ఏర్పడిన తీవ్రమైన కాటకాన్ని ఎదుర్కొనడంలో భారత ప్రభుత్వానికి సహాయం చేయడానికి అన్ని ప్రభుత్వాలూ ఉత్సాహంగా ముందుకు రావాలన్నారు.

ఈ ఒక్క విషయంలో జాన్సన్ అమితోత్సాహాన్ని తెచ్చుకుని ఎన లేని వితరణకు నడుం బిగించారు. ఆ మేరకు శ్రీమతి ఇందిర అమోఘ విజయాన్ని సాధించారు. తిండి లేని భారతీయులకు సమృద్ధిగా భోజనం పెట్టాలని జాన్సన్ నిశ్చయించుకున్నారు. ఆ సత్కార్యంలో తోడ్పడవలసిందిగా సంపన్న గృహస్థులవంటి పాశ్చాత్య దేశాలవారినందరినీ పిలుస్తున్నారు. పేదరికంలో మగ్గుతున్న ఆసియా దేశాలకు పశ్చిమ రాజ్యాలవారు సంరక్షకులు కదా! తెల్లవారి ఆధిక్యం రుజువు కావడానికి యిదొక అవకాశం.

"తీవ్రమైన కాటకం"అనే పదాలను జాన్సన్ వాడితే శ్రీమతి ఇందిర అభ్యంతరం చెప్పలేదు. భారత ప్రజలు తిండిలేక మలమల మాడిపోతున్నారని పాశ్చాత్య దేశాల పత్రికలలో భారీగా ప్రచారం జరిగితే ఆమధ్య శ్రీమతి ఇందిరకు చికాకు వేసింది. కొంచెం కొరత ఉన్నదిగాని భీకరమైన కాటకం లేదనీ అటువంటి ప్రచారం అవాంఛనీయమనీ, మన ప్రతిష్ఠకు భంగకరమనీ ఆమె ప్రకటించారు. ఇప్పుడు జాన్సన్ కూడా అలాగే మాటాడారు గాని, అప్రియంగా ఉన్నా ఊరుకోక తప్పదని ఇందిర భావించారు. అమెరికన్ గోధుమలు మనకు కావాలి. ఆ పెద్దమనిషి ఉదారంగా యిస్తున్నప్పుడు, మన బింకాలు పలకడం ఎలా సాధ్యం?

భారత ప్రధాని వచ్చిన సమయ సందర్భించినందుకు ప్రెసిడెంట్ జాన్సన్ సంతోషించారు. శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రిగారు తనను ప్రాధేయపడడానికి నిరాకరించినప్పుడు జాన్సన్‌కు కోపం వచ్చింది. అత్యుగ్ర రాజ్యపు అధినేత అలాటి ధిక్కారాన్ని సహించగలరా? ఇప్పుడు శ్రీమతి ఇందిర స్వయంగా వెళ్ళారు కాబట్టి అమెరికా ప్రెసిడెంటు ప్రతిష్ఠ నిలబడింది. అందువల్లనే, కావలసిన ధాన్యాన్ని తీసుకు వెళ్లవచ్చునన్నారు.

తక్కిన సమస్యల సంగతే మిటి? ప్రస్తుతానికి ఉదారంగా వదలేశారు. వియత్నామ్ గురించి శ్రీమతిఇందిర ముఖావంగా ఊరుకున్నారు. కాష్మెంట్ ప్రకటన గురించి ఉభయులూ ఎటూ తేలకండా ఊరికే ప్రస్తావించారు. అమెరికా నుండి మనం ఆశిస్తున్న ఆర్థిక సహాయం గురించి జాన్సన్ యిదమిత్థంగా ఏదీ చెప్పలేదు. ప్రతి విషయంలోనూ పాకిస్తాన్‌తో మన దేశాన్ని ముడిపెట్టడం, దానితోపాటు విస్తరి వేసి ఏదో యింత వడ్డించడం తప్ప అంతకన్న విలువ ఇండియాకు యివ్వడానికి అమెరికా నిరాకరించడం, మొదలైన అసలు సమస్యలన్నీ యథాతథంగా ఉన్నాయి! అదనపు గోధుమల కోటా ఒక్కదాని కే ప్రస్తుతమనం సంతోషించాలి.

కోనారావు పేటలో మార్కండేయ భవనం

సిరిసిల్ల, మార్చి 31

సిరిసిల్ల తాలూకా కోనారావుపేటలో పద్మశాలి సంఘ ఆధ్వర్యాన మార్కండేయ భవననిర్మాణం జరుగుతున్నది. బొంబాయిలోఉన్న పద్మశాలి కార్మికులు దీనినిర్మాణమునకు పూనుకొనిరి. విషయుల రాజలింగం నిర్వాహకుడుగా పని చేస్తున్నారు.

మానవత్వంలో దైవత్వం

మనవుడిలోని నిసలైన మానవత్వం మనల్ని కదిలిస్తుంది. ఆ వ్యక్తిలోని మానవత్వానికి మనం జోహార్లు అర్పిస్తాము. ఆ ఉన్నత మానవత్వ లక్షణాలే దైవత్వం అనిపిస్తుంది కాని చరిత్ర ఎరిగినంతవరకూ మానవత్వానికి కొన్ని పరిమితులు ఉటూనే ఉన్నాయి. ఎంతటి ఉన్నత మానవుడైనా తన కుటుంబాన్నీ స్నేహితుల్ని, సమాజాన్ని కొంతమటుకు దేశాన్నీ, ప్రేమించగలడేమో - అందులోనూ తాను ఏర్పరుచుకొన్న ఆశయాలకి దగ్గరగా ఉన్నవాళ్ళని ఇంకొంత విశాలహృదయుడైతే విశ్వమానవాళి పట్ల సామభూతి చూపించగలడేమో - ప్రతి వ్యక్తిని ప్రేమించటం మాత్రం తనకు మించిన పని అవుతుంది. ఎందుకని? "భిన్నత్వం"- సామాన్య మానవుడినహేలజలక్షణంగమక. ప్రతి జీవరాశిని వర్గ లింగ, కుల మత మంచీ చెడూ వివక్షత లేకుండా ప్రతి వ్యక్తినిత స్వంత బిడ్డల మాదిరిగా ప్రేమి దగల వారున్నారా? ఇతరులలోని తప్పులు ఎత్తిచూపకుండా వాత్సల్యాన్ని కురిపించగలవారున్నారా? నిజంగా అలాంటివారుంటేవారిని మనం దేవుడుగా కొలవవచ్చా? అయినా దేవుడంటే కిరీటం దరించి వాలుగు చేతులలో ఉండటమా? బిడ్డలను ప్రసాదించటం, వరాలను అనుగ్రహించటమే దేవుని ప్రత్యేక లక్షణమా? "ప్రేమ"లో దైవత్వం లేదూ

దేవుడిగా వేలాదిప్రజలు అరాధించే 'అమ్మ'ని జిల్లెళ్ళమూడిలో చూసిన తరువాత అనిపించింది. దేవుడు వున్నాడో లేడో కాని దేవుణ్ణి మరపించే అమ్మ ఇక్కడవుందని.

'అమ్మా' మేము ఎన్నో తప్పులు చేస్తూంటాము కదా మరి మమ్మల్ని చూసి నువ్వేమనుకుంటావో? అంటే "బిడ్డలతప్పులు తలికెకను పించవు" అంటుంది 'అమ్మ'. ఒకసారి నేనడిగాను అమ్మను - మాబోటివాళ్లూ గొప్ప యోగులపాదాలనున్నప్రజ్ఞి స్తేవారికి మా పాపాలవలన వళ్లు మంటలుఎక్కుతాయ్. అంటూరుకదా మరీ నీకు అలా అనిపించదా? 'అమ్మ'నాకళ్ళలోకిచూస్తూఅంది మీపాపాలేనాకంటుతేమిగొప్పలక్షణాలు కూడా అంటాలిగా. అన్నారు. ఈ విషయాన్ని కొద్దిగా వివరిస్తూ శక్తి అంతా ఒక్కచేటి-తినుకోవటం తెలిస్తే విడిచిపెట్టటమూ తెలుస్తూంది" ఆశ్చర్య మనిపించింది. మిగతా విషయం ఏమైనప్పటికీ 'అమ్మ' అమ్మయినందుకు తన బిడ్డలు ఏలాంటి వాళ్ళయినప్పటికీ భరించక తప్పదు.

'అమ్మ' దగ్గరికి భిన్న వర్గాలవారు భిన్న మతస్థులవారు వస్తూంటారు. వారు ఎవరైనా "ఏం కావాలా భోజనం చేశావా?" అని అడుగుతుంది ఆ హృదయాంతరాళల్లో ఎన్నడో ఘనీభవించిపోయిన మనలోని మానవత్వం ఆ పలుకరింపులో కరిగి కన్నీరుగా ప్రవహిస్తూంది దీర్ఘరోగాలతో బాధపడే పీడితజీవులు అంధులు, వికలాంగులు, పసిపిల్లల పట్ల 'అమ్మ' ప్రత్యేక శ్రద్ధవహిస్తూంది. కాళ్ళు, అప్పుడప్పుడూ 'అమ్మ' తన బిడ్డలందరికీ స్వయంగా అన్నంకలిపి ముద్దలుచేసి పెడ్తూంటే ఎలా ఉంటుందో వేరే చెప్పాలా? చిన్న పాడు అలా తిన్నామో లేదో కాని యిప్పుడు తినటం జరుగుతోంది అనిపిస్తూంది అని అన్నవు ముద్దలుకావు వాత్సల్యాన్ని పెన్న ముద్దలుగా పెడ్తున్నదా 'అమ్మ' అనిపించింది నాకోసారి.

సూర్యోదయంనుండి- సూర్యోదయం వరకు వచ్చే బిడ్డలకి ఎప్పుడూ భోజనం తయారుగా ఉంచుతుంది ఇన్ని వందలు. వేలమందికి 'అమ్మ' ఎలా పెట్టగలుగుతోందో నాకు యిప్పటికి తెలియదు! ఈ సందర్భంలో నాకో సంఘటన గుర్తు వస్తోంది. 'అమ్మ' దగ్గరికి ఒక సారి ఓ ప్యాసులవారు. మరో వ్యక్తి వల్సారుట ప్యాసులవారితోవచ్చినవ్యక్తివారిని 'అమ్మ'కి పరిచయం చేస్తూ వీరుఇదివరకు రోజుకి బాలుగువందల మందిదాకాఅన్నదానం చేసేవారు యిప్పుడు సూరుమందికి కూడా పెట్టలేకుండా ఉన్నాం. మీరు యిక్కడ ఇంతమందికి ఎలా పెట్టగలుగుతున్నారు? వెంటనే 'అమ్మ' అంది "అక్కడ మీరు పెడుతూన్నారు యిక్కడ నాళ్ళన్నం నాళ్లు తింటున్నారు";

'అమ్మ'ను గురించి చెప్పకోవాలంటే ఎన్నో కథలు ఉన్నాయి. ఇంకా నాన్నను నికలాంగులు అంటే 'అమ్మ'కి ప్రత్యేకమైన శ్రద్ధ అని! అలా అయినామాత్రం ఎందుకు దాలంటారా? పడిచే పిల్లవాడు

'భరణు'

పారాడే పిల్లవాడంటే తల్లి పారాడే పిల్లవాడిపట్ల శ్రద్ధ ప్రత్యేకంగా ఉండదు. శ్రద్ధ వేరువేరు కావచ్చు ప్రేమయందుమాత్రం యిదరి యందు ఉటుంది. 'అమ్మ' ఓసారి చీరాలనుండిపాటల్ వెళ్ళారట అప్పుడోక్షి జ్వరం అస్వస్థతవుంది. 'అమ్మ' ఆ అస్వస్థతలో భయంకరమైన వ్యాధులతో బాధపడుతున్నవారిని చూసింది. వారి మంచాలమీద కూర్చొని వారికి పరిచర్యలు చేసింది చూస్తేనే గగుర్పాటు కలిగించేవాళ్ళ కరీరాలను తన కరకమలాలతో నిమిరింది. ఇదంతాచూస్తూన్నా డాక్టర్ 'అమ్మ' దగ్గరకొచ్చి "అమ్మా- అని భయంకరమైన అంటువ్యాధులు- మీరు వారిని ముట్టుకోకూడదు-అని అన్నాడట. వెంటనే అమ్మ అన్నారుట వారు ఎవర్ని ముట్టుకుంటే ఆ వ్యాధి వచ్చింది కనుక్కోనాన్నా అని. డాక్టర్ నివ్వెరపోయాడు! ఆ రోగులు మాత్రం 'అమ్మ' బిడ్డలుకారు? పల్లెగుడిపెల్లో కళ్ళు అమాయక బీద ప్రజల తృప్తికోసం వారుతినే గంజిమెతుకుల్ని స్వీకరించింది. నిజంగా వారెంత అస్పృశ్యతకు లోనవుతున్నారు. హృదయాల్లో అప్పుడు మ్రోగినమధుర గీతికలు ఏమిటో! ఆర్థిక ఇనుపతెరలు, సామాజిక అడ్డుగోడలు, కులమత కందకాలు- ఇవి వేటినీ 'అమ్మ' తనకీ తన బిడ్డలమధ్య వుండటం సహించదు! బహుశ అందుకేకాబోలు 'అమ్మ' అంటుంది: "కుళ్ల శోధితాల కులమే నాకులము"ని! "అందరికి సమ్మతమైందే తన మతమని"నీన్ని...ఇలా సంఘటనల గురించి చెప్పుకొంటూపోతే ఎన్ని గ్రంథాలయినా వ్రాయవచ్చు.

మేధావంతులు, పండితులు, ఆధ్యాత్మిక విజ్ఞాన ఉన్న పెద్దవాళ్ళు చాలా మంది అమ్మ దగ్గరికి వచ్చారు. ఇప్పుడూ వస్తూంటారు. వారు 'అమ్మ' ఆధ్యాత్మిక విషయాలకు సమాధానాలు యివ్వటంగాని వివరించటంగాని జరిగేప్పుడు-నవ్విస్తూ, నవ్వుతూ, ఛలోక్తులు విసురుతూ, సామాన్య మానవురాలుగా ఏమీ తెలియనట్టు అప్పుడప్పుడూ కనిపించే అమ్మనే ఆధ్యాత్మిక విషయాలను గురించి మాట్లాడుతోంది అనిపిస్తుంది. 'అమ్మ' మాటలు మీగడ తరకలలాగా వుంటాయి. 'అమ్మ' మామూలుగా బడి కెళ్ళి చదువుకోలేదు-కానీ 'అమ్మ' ఇచ్చే సమాధానాలు ఎంత సహజంగా! విపులంగా వుంటాయంటే "ఇంత చిన్న విషయం నాకెందుకు తోచలేదు!" అని అనిపించేట్టుగా వుంటాయి-పృచ్ఛకుడికి సైతం, ఎంతటి క్లిష్టమైన విషయాన్ని అయినా సులువుగా భావగంభీరతతో చెప్పటం 'అమ్మ' యొక్క ప్రత్యేకత "కైవల్యం అంటే వైకల్యం లేనిది. "భగ్నము లేనిది స్వర్గము" "ధ్యానే ధ్యాన ము"-ఇలా ఎన్నో చెప్పారు. 'అమ్మ' ఇప్పటికే చెపుతూ వుంటారు.

అసలు 'అమ్మ'ని వూరికే చూస్తూ కూర్చుంటే చాలు విసుగనిపించకుండా ఎంతకాలమైనా ఇట్లే గడిచిపోతుంది అప్పుడప్పుడు ఇతర వూళ్ళనుండి వచ్చిపోయేవారు 'అమ్మ' దగ్గర కెలవు తీసుకుంటే దృశ్యం చూసితీరాలి కార్యత్యతలు ముందుకు పెట్టుతుంటే. 'అమ్మ' వాత్సల్యత వెనక్కి లాగుతుంటే అవ్యక్త పడే బాధ అనుభవించవలసిందే కాని వివరించలేనిదానిది

ఇంతకీ 'అమ్మ' ఎక్కడున్నారు అని కదూ! గుంటూరు జిల్లాలో, కాపట్ల తాలుకాకి పడు మైళ్ళ దూరంలోఉన్న జిల్లెళ్ళమూడిలో వున్నారు. అదే అర్కపురి కూడాను. అర్కపురి చాలా చిన్న గ్రామం. మనమంతా ఉండటానికి అవరణలో భవనంలు ఉన్నాయి - ఇంకా కొన్ని నిర్మాణం కానున్నవి. అక్కడి పద్ధతులు ఏమిటా అనా? పద్ధతులు ఏమీ లేవు మన ఇళ్ళలో ఉన్నట్టే. ఎన్నాళ్ళుండొచ్చు-మన ఇంట్లో మనం ఎన్నాళ్ళున్నా?ఎవరికి అభ్యంతరం ఏముంటుంది? విచిత్రంగా వుందంటారా? ఏమీలేదు. ఎందుకంటే అది మఠమూ కాదు, సత్రమూకాదు విశ్వకుటుంబం కోసం ఏర్పడ్డ విశ్వమానవాలయం!

దైవత్వం, మానవత్వం రెండూ సమంగా కలగలసి ప్రవహించే రెండు పవిత్ర నదులను "అమ్మ"లో చూడవచ్చు. "అమ్మ" మాటల్లోనే చెప్పుతే "భిన్నత్వం లేని మనత్వమే దైవత్వం" అందుకే "అమ్మ" దైవం కూడాను.

(నేడు జిల్లెళ్ళమూడిలో జరుగుతున్న మాతృశ్రీ జన్మదినోత్సవ సందర్భంగా)

కరువుభత్యం హెచ్చింపు ఒప్పందంపై మహాదేవ్‌సింగ్ విమర్శ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31

అధిక వేతనాలు, ఇతర సౌకర్యాలు పొందడానికై శ్రామిక సిబ్బంది జరుపుతున్న పోరాటాన్ని పటిష్ఠంచేయడానికి ప్రభుత్వ యజమాన్య రంగంలోని పరిశ్రమలలో పనిచేస్తున్న సిబ్బంది యావన్మందీ సుసంఘటితులై సమైక్యంగాఉండాలని విజ్ఞప్తిచేస్తూ హింద్ మజ్దూర్ సభ కార్యదర్శి శ్రీ బి. ఎస్. మహాదేవ్ సింగ్ నిన్నటి రోజున ఇక్కడ ఒక ప్రకటన చేశారు.

సవరణ చేసిన కరువుభత్యం రేట్ల విషయంలో సమిష్టికార్యాచరణ మండలి వాయకులు ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకొని సంతకాలు చేయడంలో, విజ్ఞత లేనట్టు ఎస్. జి. ఓలు. ఉపాధ్యాయ వర్గాలలో కొందరు కావిస్తున్నట్టు ఆయన చెప్పారు.

పెట్రూరు ఎస్. జి ఓలు. ఉపాధ్యాయులు నెలబుచ్చిన అసంతృప్తి, ఈ ఒప్పందంపట్ల ఏర్పడిన నిర్వేదానికు తార్కాణం తమ సంస్థ పటిష్ఠతను సంకల్పబలమును ఎస్. జి. ఓ లాయకులు సరిగా అంచనా వేయడంలో విఫలమైనట్టు తోస్తుంది.

సరసమైన ధరలకు ఆహారధాన్యాలు సరఫరా చేయడానికి తలపెట్టిన పథకాన్ని తిరస్కరించడంవల్ల ఈ ఒప్పందం ద్వారా తమకు లాభం కలిగింది లేక నష్టం సంప్రాప్తించినది కొంతమంది సిబ్బంది ఊహించలేని స్థితిలో ఉన్నారు.

ప్రభుత్వ యాజమాన్య రంగంలోని పారిశ్రామిక సంస్థల కార్మికసంఘాల వాయకులు ఈ ఒప్పందంలో భాగస్వాములు కాకపోయినప్పటికి ఈ సంస్థలకు చెందిన పారిశ్రామిక సిబ్బందికి కూడా ఒప్పందపు తీరతులకు కట్టుబడి చేయాలని ప్రభుత్వం నిర్ణయించినది.

ఆర్. టి. సి. విద్యుచ్ఛక్తి శాఖ సిబ్బంది తీవ్రమైన అసంతృప్తి వెలిబుచ్చారు. గుమస్తాలు, శ్రామికసిబ్బంది మధ్య విభేదాలు కల్పించాలని ప్రభుత్వంచేసిన కృషి విజయవంతం కావడం విచారకరం.

ప్రభుత్వం కరువుభత్యాన్ని ఇంకా హెచ్చిస్తూ ఇటీవల చేసిన ప్రకటనను గురించి శ్రీ మహాదేవ్ సింగ్ ప్రస్తావిస్తూ దీనివల్ల ఒక క్రొత్త సమస్య ఉత్పన్నమైందని చెప్పారు.

హైదరాబాద్ నగరంలో పనిచేసే సిబ్బందికి మాత్రమే 6 రూపాయలు నగర అలవెన్సును ఇవ్వాలని గైకొనిన నిర్ణయం, జీవన ప్రమాణాల అధికంగా గల విజయవాడ, విశాఖపట్టణం వరంగల్ మొదలైన పట్టణాలలో పనిచేస్తున్న సిబ్బందికి అసంతృప్తిని కలిగిస్తుంది.

నగరంలోకూడా తెలంగాణా సిబ్బందికి అభించేసహాయం చాలా తక్కువ. ఎందువల్లనంటే ఆంధ్రసిబ్బందికి తక్కువ అద్దెలకు ఇళ్ళను కేటాయించడంవల్ల, తెలంగాణా సిబ్బంది తమ జీతాలలో హెచ్చు మొత్తాన్ని ఇళ్ళ అద్దెలక్రిందనే ఇచ్చుకొనవలసి వస్తూంది.

ఏప్రిల్ 4వ తేదీన కరీంనగర్‌లో శ్రీశ్రీ ప్రసంగం

కరీంనగర్, మార్చి 31

కరీంనగర్ జిల్లా పౌరహక్కుల మహాసభ ఏప్రిల్ మహాసభలు ఈ నెల 4వ తేదీన జరుగుతుంది. ఏప్రిల్ నాలుగవ తేదీన సిరిసిల్లలో శ్రీశ్రీ ప్రసంగిస్తారు.

స్త్రీని వేధించిన వ్యక్తిని వారించిన ఇద్దరికి కత్తిపోట్లు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31

వాంపల్లిలోని దర్గాయూసుఫేన్ వద్ద మొన్నటి రాత్రి ఒక యువతిని వేధిస్తూండగా జోక్యం కలిగించుకొన్న ఇద్దరు వ్యక్తులు కత్తిపోటు గాయాలకుగురియై హాస్పిటల్‌లో చేరారు.

మహమ్మద్ బుర్హాన్ అనే ఒక వ్యక్తి సంతవద్ద ఒక స్త్రీని వేధిస్తున్నాడనే అరోపణపై, మహమ్మద్ షబీర్, మహమ్మర్ ఖాన్ జోక్యం కలిగించుకొన్నారని పోలీసు వర్గాలవారు చెప్పారు.

ఇలా జోక్యం కలిగించుకొన్నందుకు తీవ్రమైన ఆగ్రహంతో బుర్హాన్ ఒకరిని కడుపులోను రెండవవ్యక్తిని చేతిపైన కత్తితో పొడిచినట్టు ఆరోపించబడింది.

చుట్టు ప్రక్కల ఉన్నవారు, వెంటనే బుర్హాన్‌ను పట్టుకొని పోలీసులకు అప్పగించారు. షబీర్‌ను, ఖాన్‌ను ఉస్మానియా హాస్పిటల్‌లో చేర్చారు. వారు చికిత్సపొందుతున్నారు.

పోలీసులు బుర్హాన్ పై కేసు పెట్టి అతనిని అధీనంలో ఉంచారు.

సీతాఫల్ మండి యూత్‌లీగ్ సమావేశం

సికింద్రాబాద్, మార్చి 31

సీతాఫల్ మండిలో ఇటీవల ఏర్పాటైన యూత్‌లీగ్ సభ్యుల సమావేశం నిన్న శ్రీ యం. రామేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి స్థానిక ప్రముఖులు హాజరైనారు. శ్రీ రామేశ్వరరావు సంస్థ ఆశయాలు లక్ష్యాలను వివరించారు. యూత్‌లీగ్ కార్యదర్శి శ్రీ ఎ. వెంకట్రావు మాటాడుతూ సంస్థ ఆధ్వర్యాన జరిగే సంఘహిత కార్యక్రమాలలో పాల్గొనవలసిందని యువకులకు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో శ్రీయుతులు యు. ఆర్. సత్యనారాయణ, ఆర్. కేశవరావు ప్రభృతులు ప్రసంగించారు.

లాల్ బహాదుర్ స్టేడియం

(1వ పేజీ తరువాయి)

ఉభయులు దేశంలో పటిష్టమైన మహాసంస్థయగు కాంగ్రెసుకు చెందారని, పూర్వ నాయకులు నిర్దేశించి ప్రారంభించిన విధానాలను వారి వారసులుఅమలు పరుస్తారని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో బదర ఉక్కుఫ్యాక్టరీనిస్థాపించేవిషయం ప్రతిఒక్కరి హృదయలోను ప్రధానంగా తొలిపికిలాడుతున్నట్టు కనబడుతూందని శ్రీ కామరాజ్ చెప్పారు ధనాభావమే అవరోధమైనట్టయితే, భావికాలంలో నివారణకు అవకాశాలుగల చిన్న ఉక్కుఫ్యాక్టరీలను ఇక్కడ నెలకొల్పవచ్చునని ఆయన అన్నారు. ఈసందర్భంలో స్వర్గీయ ప్రధాని చేసిన వాగ్దానాన్నైనా మీరు తన పరాని నెరవేర్చడంలో ఏలాంటిదే హాంలేదని శ్రీ కామరాజ్ తెలిపారు.

సంజీవరెడ్డి అభిభాషణ

కేంద్రమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఉపన్యసిస్తూ, పొరుగు స్టేట్స్‌లైనమహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌ల మధ్య అవాదినుండి ప్రక్కదారిపోతున్న సుప్రసిద్ధావ సంబంధాలను పునర్నిర్మాణదేశారు.

శ్రీ సంజీవరెడ్డి ప్రసంగాన్ని కొనసాగిస్తూ, ఆంధ్రప్రదేశ్ ఇటీవలికాలంలో వ్యవసాయం ఇరిగేషన్ కార్యక్రమాలపట్ల నే కృషిని కేంద్రీకరించడంవల్ల ఇతర రాష్ట్రాలలో వలె ఇతర రంగాలలో అభివృద్ధిని సాధించలేదన్నారు. అంతర్రాష్ట్రీయవివాదాలను ఇతర రాష్ట్రాలలో అనుసరిస్తున్న పద్ధతిని అనుసరించి ఇచ్చిపుచ్చుకొనే ప్రాతిపదికపై పరిష్కరించుకోవాలని ఆయన చెప్పారు. ఒకే రంగంలో కృషిని కేంద్రీకరించినందుకు ఆయన అసంతృప్తిపడలేదు. ఎందువల్లనంటే ఈ నాడు, తరుగు రాష్ట్రాలకు ఆంధ్రప్రదేశ్ ఆహారధాన్యాలు సరఫరా చేయగలుగుతూంది. ఐనప్పటికీ, ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకంగా పారిశ్రామిక విద్యుచ్ఛక్తి రంగాలలో వెనుకపడిఉన్నస్థితిని గుర్తించి ఉదారంగా తోడ్పడ అవసరమని శ్రీ సంజీవరెడ్డి వక్కాణించారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఉక్కుఫ్యాక్టరీని నెలకొల్పడానికి పెక్కు అనుకూలమైన అవకాశాలు ఉన్నవని నిపుణుల బృందం నివేదిక స్పష్టీకరిస్తున్నందువల్ల, రాష్ట్రంలో ఉక్కుఫ్యాక్టరీని నెలకొల్పడానికి ఏలాంటి సందేహం లేదని కేంద్రమంత్రి చెప్పారు. విశాఖపట్టణంలోనే మాత్రం కాక హోస్పేట, నేలం పట్టణాలలో కూడా ఒకేకాలంలో ఉక్కుఫ్యాక్టరీలు ఏర్పాటుచేయాలని ఆయన అభిప్రాయపడ్డారు.

దేశంలోని స్టేడియంలు అన్నిటిలో ఇది మిక్కిలి శ్రేష్ఠమైనదని శ్రీ బ్రహ్మానందరెడ్డి పేర్కొంటూ, ఇక్కడ పెక్కు జాతీయ క్రీడోత్సవాలు నిర్వహించడానికి స్పోర్ట్స్ కౌన్సిల్ కృషిచేయగలదనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు

ప్రారంభంలో స్పోర్ట్స్ కౌన్సిల్ అధ్యక్షుడు, రెవిన్యూమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షులకు, ఇతరఅతిథులకు స్వాగతంచెపుతూ ఈస్టేడియంనకు 1960లో అప్పుడు కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఉన్న శ్రీ సంజీవరెడ్డి శంఖుస్థాపన చేశారని తెలిపారు.

సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు వందన సమర్పణ చేశారు.

ఇంగ్లీషు బోధనపై పునశ్చరణ తరగతులు

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాదు, మార్చి 31

రాష్ట్రవిద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ (ట్రెయినింగ్) శ్రీ షేక్ మౌలా, విద్యాశాఖ డైరెక్టర్ కార్యాలయంలోని ఇంగ్లీషు స్పెషల్ అధికారి శ్రీ కృష్ణమూర్తి ఇంగ్లీషు బోధనలో ఒక వారం రోజులపాటు పునశ్చరణ తరగతులను ఇక్కడ నిర్వహించారు. స్కూళ్ళ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లు విద్యా విషయిక నిపుణులు ప్రైమరీ సెకండరీ స్కూళ్ళలోని ఇంగ్లీషు టీచర్లు 41 మంది ఈ తరగతులకు హాజరైనారు. ఇంగ్లీషు భాషాబోధన గురించి వీరికి ఉపన్యాసాలు ప్రయోగాలద్వారా పాఠాలు చెప్పారు.

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకునిహత్యకేసులో మరోఇద్దరు అరెస్టు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31

ఖమ్మంజిల్లా కాంగ్రెస్ నాయకుడు పాదిలి వేదాద్రి హత్యకేసులో సి ఐ డి. పోలీసులు దేవేంద్రనాథ్, జానకి రామయ్య అనే మరొక ఇద్దరు వ్యక్తులను అరెస్టుచేశారు.

పాదిలి వేదాద్రి, తుపాకి ఉటాగాయాలతో బుధవారం వెకువజామున మంచంలో మరణించిన సంఘటన పాఠకులకు విదితమే.

వాలుగు గ్రామాలపై రాజకీయ యాజమాన్యాన్ని పునర్నిర్మించుకొని ఏర్పడిన దీర్ఘకాలవిభేదాలవల్ల వేదాద్రి హత్య జరిగినట్టు చెప్పారు.

కేసుమళాన పోలీసులు మార్చి 15వ తేదీన పోలీసు సహకారంతో స్థానిక పోలీసులకు చేరవు అయినకీలి తేలియ పరచడంలో ఎక్కువ తోడ్పడింది.

ప్రజావాణి

ధరల పెరుగుదల అరికట్టాలి

ఆర్యా!

రాష్ట్రవ్యాప్తంగా జరగవలసిన యస్.జి.పోల సమ్మె అటు ప్రభుత్వమూ యిటు ప్రతినిధులు ప్రదర్శించిన సహకార, సమన్వయక్రమమైన వైఖరులవల్ల ఒక పరిష్కారాన్ని సాధించి రాష్ట్రంలో ఎలాంటి గందరగోళాన్ని సృష్టించకుండా ఆగిపోయింది. వ్యాపారపూర్వకంగా ఒక చక్కటి పరిష్కార మార్గాన్ని కనుగొన్న ప్రభుత్వము యస్ జి పోల ప్రతినిధులు ఎత్తైన సాలభినందనీయులు కాని, యింతటితో యీ సమస్య సంపూర్ణంగా పరిష్కరించబడిందనిఅనిపించలేదు "ఆంధ్రభూమి" సంపాదకీయాలలో అనేకసార్లు వివరించినటుగా ధరల పెరుగుదల అరికట్టనంతవరకూ కొద్ది జీతాలపై ఆధారపడిన ఉద్యోగస్థులు తా ఆ దోళన పడకతప్పదు. ఆందోళన చెయ్యకతప్పదు. గనుక ప్రభుత్వ వైఖరిలో నిర్మాణాత్మకమైన మార్పురావాలి ధరలు పెరుగకుండా నిరోధించాలనే భావం పాలకులకు దృఢ గా కలగాలి. ఉన్నతపదవుల్ని చేపట్టిన

వాణిజ్యభూమి

కలకత్తా, మద్రాస్ స్టాక్ మార్కెట్లలో వ్యాపార మాంద్యం

కలకత్తా, మార్చి 31 (పి.టి.ఐ)

కొత్తగా ప్రోత్సాహాలేమీ లభించకపోవడంతో వ్యాపారస్తులు జాగ్రత్త పడడంవల్ల కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజిలో నేడు వ్యాపారం చాలా మందకొడిగా సాగింది. వాటాల ధరలు హెచ్చు కన్నులు ఒక పరిమితిలో నే జరిగాయి.

ముగింపు ధరలు

క్లియరింగ్ సెక్యూరిటీలు :- బిర్లా జూట్ 24-62, డన్ లప్ రబ్బర్ 20-50 గెస్ట్‌కీన్ 17-75, హిందీ మోటార్స్ 15-62 హార్గాజూట్ 13-75, జె. కె. 5-30, ఇండియన్ అల్యూమినియమ్ 25-31, ఇండియన్ కాపర్ 2-72, ఇండియన్ బర్న్ 25-58, టైపూర్ ఉద్యోగ్ 10-44 టేలోరామ్ 22-69 ఒరిస్సా సిమెంట్ 11-25, ఓరియంట్ పేపర్ 81-75 రోహ్‌టాస్ 7-66, టెక్స్‌టైల్స్ మిషనరీ 19-10.

బాండ్లియర్డ్ సెక్యూ 8 టి లు:- ప్రభుత్వ సెక్యూరిటీలు 3 శాతం ప్రభుత్వ పత్రం 58-00, అదేశాతం 1975 85-00 అదేశాతం 1986 58-90, 4 శాతం 1970 98-00, 3 1/2 శాతం 1969 96-10, 4 1/4 శాతం 1978 96-20 4 3/4 శాతం 1989 98-00, 5 1/2 శాతం 1990 100-10, 5 1/2 శాతం మద్రాస్ 1977 90-75, 4 3/4 శాతం ఒరిస్సా 1976 84-40, 5 1/2 శాతం ఒరిస్సా 1977 90-70 5 1/2 శాతం ఉత్తర ప్రదేశ్ 1977 90-80, 4 శాతం మధ్య ప్రదేశ్ 1971 90-00.

బ్యాంకులు:- హిందూస్తాన్ మర్కంటైల్ 16-75, పంజాబ్ నేషనల్ 24-06

రైల్వే: ఢిల్లీ టోటాస్ రైల్వే 8-81

పత్తిమిల్లులు: శాంకర్ 10-00, కాన్పూర్ 5-25, ఎర్జిని 15-75.

బొగ్గుగనులు: సెంట్రల్ ఇండియా 7-72.

ఇనపధార మిల్లులు: ఆక్‌లాండ్ 108-00, బరంగోర్ 148-00, టెనియట్ 14-81, డల్ హౌసి 84-00 గ్రాండ్ ట్రంక్ 12-00, కంకనరా 86-00, లాండ్స్‌డౌన్ 102-00.

మద్రాసు మార్కెట్

మద్రాస్ స్టాక్ ఎక్స్ఛేంజిలో ఒక్క పెరియకరమలైని మినహాయిస్తే తోటల కంపెనీలలో మారే సంస్థ వాటాలపట్ల వ్యాపారస్తులు ఆసక్తి చూపలేదు.

ముగింపుధరలు

దక్కన్ సుగర్స్ 8-40, బ్లూ మౌంటెన్స్ 2-00, కొచ్చిన్ మలబార్స్ 6-75, కన్సాలిడేటెడ్ కాఫీ 28-25, టాక్టర్ లానీవ్యాలీ 8-48, పెరియకరమలై 4-34 లక్ష్మి 107-00, మదురై 29-10 విస్.కోక్ 114-00, తిరువాన్కూర్ రేయాన్ 17-90, ఆల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 17-15, అశోక్ లేల్యాండ్ 5-58. బాల్మియా సిమెంట్ 12-35, ఇండియా సిమెంట్ 4-92, మెట్టూర్ కెమికల్ 11-80.

రోక్కం జాబితా

సెక్యూరిటీలు:- భారత ప్రభుత్వ రుణాలు 4 1/2 శాతం (1985)98-00, అదేశాతం (1986) 99-90; మద్రాసు ప్రభుత్వ రుణాలు 4 1/4 శాతం (1970) 92-75, 4 1/4 శాతం (1972) 88-25, 4 1/4 శాతం(1974)85-90.

బ్యాంకులు:- ఇండియన్ బ్యాంకు 146-50; ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు 129-80, పంజాబ్ నేషనల్ బ్యాంకు 28-50.

చక్కెరమిల్లులు:- ఆంధ్రా 10-70; కావేరి 84-00; ఇ. ఐ. డి. 81-50, కె. సి. పి. 19-80, మైసూర్ 11-75.

రబ్బర్స్ తోటలు:- కెలాన్ 4-90, మలంకరా 18-12, రాజగిరి 27-25, వైకుండం 82-60.

తేయాకుతోటలు:- దేవషోలా 28-10, హైలెబరియా 12-87. హైల్యాండ్ 16-50. కాన్‌సుల్ 24-75, పార్క్ సైడ్ 28-72, పిరీ మెడ్ 28-50. యునైటెడ్ నీలగిరి 20-30.

కాఫీతోటలు:- కాఫిల్యాండ్స్ 21-50 రాజేంద్ర 11-75.

టెక్ స్టయిల్స్:- బెంగుళూరు వులెన్స్ 216-50 బీడింగ్ హామ్స్ 212-00 కోయంబత్తూరు కాటన్ 145-00 కోయంబత్తూరు పైపీస్ 175-00 ధనలక్ష్మి 172-00. మెట్టూరు 174-50 ప్రీమియర్ 248-00 రాజలక్ష్మి 77-00. వసంత 185-50, వెంకటేశ్వర 134-00.

సిమెంట్స్:- ఒరిస్సా 10-75.

కెమికల్స్:- ఫ్యాక్ట్స్ 4-25, తిరువాన్కూర్ కెమికల్స్ 17-62.

రవాణా:- స్టాండర్డ్ మోటార్స్ 10-00 ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్స్ 166-00.

ఇతర కంపెనీలు: బిన్ని 260-00 కార్బొరండమ్ 165-20. మద్రాసు రబ్బర్ 8-00, ప్యారీకృష్ణ నరి 2-68

వైమానిక దళ వార్షికోత్సవం

న్యూఢిల్లీ, మార్చి 31 (పి టి ఐ)

భారత వైమానిక దళం 33వ వార్షికోత్సవం రేపు జరుగుతుంది ఈ సందర్భంగా రాష్ట్రపతి, ప్రధాని, రక్షణ మంత్రి గతజ్ఞతోత్తరులు, మంత్రి ముఖ్యులు వైమానికాధికారి వౌకాదళాధిపతి వైమానిక దళ ముఖ్యాధికారి ఎయిర్ చీఫ్ మార్షల్ అర్జున్ సింగ్‌కు అభినందన సందేశాలు పంపి రారు

రాష్ట్రపతి తమ సందేశంలో ఇటీవల మన వైమానిక దళం ప్రదర్శించిన ధైర్య సాహసాలను ప్రశంసించారు

రష్యా చలనచిత్రోత్సవ కార్యక్రమంలో స్వల్ప మార్పు

హైదరాబాద్ మార్చి 31

ఢిల్లీ నుండి సోవియట్ చలన చిత్రోత్సవ ప్రతినిధివర్గం ఇక్కడికి రావడంలో స్వల్ప ఆలస్యం జరుగుతున్నందున ఉత్సవ ప్రారంభ వేళకు ఉదయం 9-30 నుండి సాయంత్రం 6 గంటలకు వాయిదా వేశారు.

కమల్ టాకీస్‌లో జరుగనున్న ఈ చలన చిత్రోత్సవ కార్యక్రమాన్ని గవర్నర్ ప్రారంభిస్తారు.

అంధులకు దృష్టిదానం ఆశయంగా నగరంలో సంస్థ ఏర్పాటు

ఆదివారంనాడు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ మార్చి 31

టి ఎల్. కపాడియా ధర్మ సంస్థ ఆధ్వర్యాన ఏర్పాటైన "దృష్టి దాన సంస్థ"కు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి వచ్చే ఆదివారం నాడు గాంధీభవన్‌లో ప్రారంభోత్సవం జరుపుతారు

అంధులకు దృష్టి కల్పించడానికి సహాయంగా ప్రజలు మరణానంతరం తమ నేత్రాలను దానం చేయడానికి వారిని ప్రోత్సహించడం ఈ సంస్థ కార్యక్రమాలలో ఒకటి.

గతసంవత్సరం ఈ సంస్థ ఏర్పడినది మొదలు స్థానికంగా ఇట్టి సంస్థల ఏర్పాటుకు ప్రోత్సహిస్తున్నది జిల్లా నగరాలలో ఇతరత్రా ఇట్టి స్థానికసంస్థలు 23 వెలసిన్నాయి తమ మరణానంతరం నేత్రదానమివ్వడానికి ఇంతవరకు 150మంది పేర్లు నమోదు చేయించుకున్నారు.

సరోజినీదేవి అస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి. శివారెడ్డి ఈ సంస్థ మేనేజింగ్ కమిటీకి చైర్మన్‌గా ఉన్నారు. ఆయన నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో పై వివరాలు వెల్లడించారు. నేత్రదానం వల్ల అందులో మాటికి 25నుండి 40మందికి వరకు తిరిగి దృష్టిని ప్రసాదించవచ్చునని అన్నారు. నేత్రదాతల సంఖ్య చాలా తక్కువగా ఉన్నదని పేర్కొంటూ మరణానంతరం కళ్ళను ఊడబెరకడంగురించి చాలా మంది ఇష్టపడకపోవచ్చునని అన్నారు నేత్రదానానికి ఎక్కువమంది ముందుకురావాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

మేనేజింగ్ కమిటి కార్యదర్శి శ్రీ టి ఎల్. కపాడియా మాట్లాడుతూ స్వల్ప కాలంలో ఈ సంస్థ సాగించిన కృషిని వివరించారు.

నేత్రదాతలను చేర్చించడానికి అంధులకు దృష్టిని ప్రసాదించడంలో వైద్య శాఖాధికారులకు తోడ్పడడానికి అధికమంచేయి స్థానిక సంస్థలు ఏర్పడడం అవసరమని ఆయన చెప్పారు.

వియత్నామ్ ప్రసక్తిలేకుండా పాకిస్తాన్, చైనాదేశాల సంయుక్త ప్రకటన

కరాచీ, మార్చి 31 (రాయిటర్)

వారం రోజులపాటు పాకిస్తాన్‌లో పర్యటించినప్పటికీ చెప్పుకోదగిన రాజకీయ ప్రయోజనాలు ఏమీ సాధించకుండానే చైనా అధ్యక్షుడు లీషావ్ చీ నేడు తిరుగు ప్రయాణం సాగించారు.

లీషావ్ చీపట్ల పాకిస్తాన్ ప్రజలు, నాయకులు కూడా అభిమానం కనపరచినప్పటికీ క్రియలో మట్టుకు ఎట్టి లాభమూ చేయలేదు.

వియత్నామ్ సమస్యపై పాకిస్తాన్ నాయకులు అమెరికాను తెగనాడక పోవడం లీషావ్ చీ అంచనాలను తలక్రిందులు చేసినదని అనుకుంటున్నారు.

ఉభయ దేశాల మధ్య స్నేహాన్ని మరింత పెంపొందించుకోవాలనీ, "దురాక్రమణ"ను ప్రతిఘటించడంలో సహకరించుకోవాలనీ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

కాశ్మీర్ విషయంలో పాకిస్తాన్ వాదాన్ని చైనా తిరిగి సమర్థించినది.

సామ్రాజ్యం వలస విధానాలను గురించి తీవ్ర వరకాలం సంయుక్త ప్రకటనలో లేకపోవడం కూడా గమనార్హమని పరిశీలకులు అంటున్నారు.

'జీవితభీమా సంస్థలో సిబ్బందిని తగ్గించే సమస్యలేదు'

కంప్యూటర్లను ప్రవేశపెట్టడంపై చైర్మన్ హామీ

బొంబాయి, మార్చి 31 (పి.టి.ఐ)

కంప్యూటర్లను ప్రవేశపెట్టడంవల్ల సిబ్బందిని తగ్గించడం జరగదని జీవిత భీమా కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బి.డి. పాండే హామీ ఇచ్చినట్లు జీవిత భీమా సంస్థల సిబ్బంది అఖిల భారత సమాఖ్య సంయుక్త కార్యదర్శి శ్రీ ఎన్. చక్రవర్తి తెలిపారు.

ఐ ఎన్.టి.యు.సి. ఉపాధ్యక్షుడూ పార్లమెంటు సభ్యుడూ అయిన శ్రీ అబిదలీఖాన్ నాయకత్వాన ఉద్యోగుల ప్రతినిధివర్గం నేడు చైర్మన్‌తో సమావేశమైనప్పుడు ఆయన పై విధంగా హామీ ఇచ్చినట్లు శ్రీ చక్రవర్తి తమ వ్రాతలో పేర్కొన్నారు.

మహారాష్ట్రకు తరలిస్తున్న 9 బియ్యంబస్తాల జప్తు

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, మార్చి 31

నిజామాబాదు జిల్లా సప్లైఆఫీసర్ శ్రీ ఎస్. ఆర్. శ్రీనివాసన్ ఈ నెల 20,21 తేదీలలో రాత్రి సమయంలో సరిహద్దు చెక్ పోస్టు ప్రాంతాలలో ఆకస్మిక పర్యటనలుజరిపి మహారాష్ట్ర ప్రాంతంలోకి దొంగరాటుగా బండిలో తీసుకొని వెళ్ళుతున్న 9 బియ్యం బస్తాలను జప్తు చేసారు. కందుకుర్తి గ్రామంలో కూడా రెండు బియ్యంబస్తాలను వశపరచుకొన్నారు.

బాన్‌స్వాడ సమితిశాఖ ఉపాధ్యాయుల యూనియన్ ఎన్నికలు

బాన్ స్వాడ, మార్చి 31

రాష్ట్ర ఉపాధ్యాయుల యూనియన్ బాన్ స్వాడ సమితిశాఖ ఎన్నికలు శ్రీ గంగాధర్ గౌడ్ అధ్యక్షతన ఈ నెల 18న జరిగినాయి 1966వ సంవత్సరానికి దిగువన పేర్కొనినవారు కార్యవర్గం సభ్యులుగ ఎన్నికైనారు.

అధ్యక్షుడు; శ్రీ ఇ. లింగారెడ్డి (పంచాయతిసమితి బాన్ స్వాడ) కార్యదర్శి; శ్రీ దత్తాత్రేయరావు (బాన్ స్వాడ) సంయుక్త కార్యదర్శి; శ్రీ పి పుల్లారెడ్డి (బాన్ స్వాడ) ఆర్థిక శాఖ కార్యదర్శి; శ్రీ వి. గోపాల్ రెడ్డి (నవరుల్లాబాద్)

వికారాబాద్‌లో ఫైర్ స్టేషన్‌కు ప్రారంభోత్సవం

హైదరాబాద్, మార్చి 31 (ఎ.ఎన్.ఎస్)

వికారాబాద్‌లో అన్ని హంగులతో కూడిన ఫైర్ స్టేషన్‌ను కొత్తగా చేకూర్చారు. ఈ స్టేషన్‌లో 17 మంది సిబ్బంది, ఒక స్టేషన్ ఆఫీసరు ఉన్నారు. ప్రాంతీయ అగ్నిమాపక దళాధికారి శ్రీ జగదీశ్వరరావు ఫైర్ స్టేషన్‌కు నేడు ప్రారంభోత్సవం జరిపారు. టౌన్ హాలులో ఏర్పాటైన ప్రారంభోత్సవ సభకు పెక్కుమంది అధికారులు, అనధికారులు హాజరైనారు.

సన్నకారు రైతులకు ప్రభుత్వ సహాయం

కాంగ్రెస్ కార్యకర్తల సభలో ప్రసంగిస్తూ కామరాజ్ సూచన

హైదరాబాద్ మార్చి 31 (ఎ.ఎన్.ఎస్)

రైతులకు లాభం చేకూర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏదో కొంత చేస్తున్నదనే అభిప్రాయం రైతులకు కలిగేట్టు చూడడం అవసరమని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ తమ పార్టీ కార్యకర్తలకూ ప్రభుత్వానికి ఉద్బోధించారు.

లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులూ, పంచాయతి సమితులు జిల్లా పరిషత్ అధ్యక్షులు ఇతరత్రా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో నేడు ఇక్కడ జూబ్లీహాలులో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా ఉద్బోధించారు.

కోళ్ళ పెంపకం, మొదలైన పథకాలద్వారా విదేశాలలోవలె రైతులకు ప్రభుత్వం తోడ్పడాలని ఆయన చెప్పారు.

గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజలకు ఉపాధి కల్పించే నిమిత్తం గ్రామాలలో చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పాలని ఆయన సూచించారు

పెద్దపెద్ద పారిశ్రామిక వేత్తలకు రుణాలిస్తున్న ప్రభుత్వం సన్నకారు రైతులకు ఎందుకు ఇవ్వకూడదని ఆయన ప్రశ్నించారు.

ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకు పోగు తున్నందుకు ఆయన సంతోషం ప్రకటించారు.

వ్యవసాయ పథకాలకు ప్రాధాన్యత ఇవ్వాలనీ, పరిశ్రమలను ఏర్పాటుచేసేటప్పుడు అక్కడ నుండి పదార్థాలు లభిస్తాయా లేదా అనే విషయాన్ని దృష్టిలో పెట్టుకుని నిర్ణయించాలని ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం ఆర్థిక సహాయం అందజేయాలనే ముఖ్యమంత్రి అభ్యర్థనను ఆయన బలపరిచారు.

కొన్ని రాజకీయ పార్టీలు అహేతుకమయిన తమ స్వప్రయోజనాలకు వినియోగించుకోవడానికి యత్నించడం పట్ల విచారం ప్రకటిస్తూ దానిని జాతీయ సమస్యగా గుర్తించాలని ఆయన సూచించారు.

రామన్న ఎన్నికలను ప్రస్తావిస్తూ ప్రతిపంచాయతి సమితి ప్రాంతంలో నూ ఎన్నికల నిధికిగాను ఐదువేల రూపాయలు వసూలు చేయాలని. తద్వారా మొత్తం 20 లక్షల రూపాయలు సమకూరాలాయని ఆయన అన్నారు ఆ విధంగాచేస్తే నిధులకోసం పంపన్నల వద్దకు వెళ్ళవలసిన అవసరం ఉండదని ఆయన చెప్పారు.

అంతకుముందు కామరాజ్‌కు స్వాగతం చెపుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ సంస్థ, ప్రభుత్వమూ సాధించిన విజయాలను ముఖ్యమంత్రి వివరించారు

ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రంనుండి ఇతోధికంగా సహాయం లభించవలసి స్తే దక్షిణ రాష్ట్రాలన్నీ అపారంగా అభివృద్ధి తేకుండా అడ్డుకోగలమని శ్రీ బ్రహ్మానంద రెడ్డి అన్నారు.

పి. వి. నరసింహారావు శ్రీ పి. తిమ్మారెడ్డి వందన సమర్పణ చేసారు

నాల్గవ ప్రణాళికలో నగరంలో టూరిస్టు హోటల్ ఏర్పాటు

కౌన్సిల్‌లో మంత్రి వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ మార్చి 31

నాల్గవ ప్రణాళిక కాలంలో టూరిజం శ్రీ దక్షనగరంలో మొదటి తరగతికి చెందిన పెద్ద టూరిస్టు హోటల్‌ను ఏర్పాటు చేయ నిర్ణయించినట్లు మాత్రం ఉన్నదని దీనిని ప్రణాళిక పథకాలలో చేర్చడం జరిగిందని టూరిజం మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి నిన్న శాసన మండలిలో తెలిపారు

బేగంపేట విమానాశ్రయానికి పక్కన ఉన్న స్థలాన్ని టూరిస్టు హోటల్ కొరకు ఇవ్వవలసి దని హోటల్ కార్పొరేషన్ రాష్ట్రప్రభుత్వాన్ని కోరినట్టున్నా ఆ కోర్కెను ప్రభుత్వం మన్నిస్తు దని ఆయన చెప్పారు రాష్ట్ర ప్రభుత్వం హోటల్ కార్పొరేషన్ ఈ హోటల్‌ను నెలకొల్పి నిర్వహిస్తాయని మంత్రి చెప్పారు.

1966-67 సంవత్సరానికి ధాన్య ధరలను ఇక నిర్ణయించలేదని ఆహార వ్యవసాయ శాఖల మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి శ్రీ కూర్మా వెంకయ్య ప్రశ్నకు జవాబు చెప్పారు. కాండవరాయ రిజర్వాయర్ నిర్మాణం వాటి గవ ప్రణాళిక మొదట్లో పూర్తి కాగల దని ఆయన అదే ప్రశ్నకు చెప్పారు.

రాష్ట్రంలోని వివిధ జిల్లాల కరువు బాధితుల సహాయార్థం రెండు కోట్ల 66 లక్షల రూపాయల మొత్తాన్ని వెచ్చించినట్టు రెవెన్యూ మంత్రి శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి శ్రీ పి శ్రీ రామమూర్తికి తెలియ చేసారు. అహ్మద్నీ వల్ల 16 జిల్లాలలోని 1,919 గ్రామాలు దెబ్బ తిన్నట్టు ఆయన తెలిపారు

మైసూరు ప్రభుత్వంతో చర్చలకై శ్రీ జె.వి బెంగుళూరు ప్రయాణం

హైదరాబాద్ మార్చి 31 (ఎ. ఎన్. ఎస్)

మైసూరురాష్ట్రం నుండి ఆదనంగా విద్యుచ్ఛక్తిని సంపాదించే విషయమై చర్చలు జరపడానికిగాను విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షుడు శ్రీ జె వి. వరసింగరావు ఏప్రిల్ 8వ తేదీన బెంగుళూరుకు బైలుదేరి వెళ్ళారు.

ఏప్రిల్ 8 నుండి 6 వరకు భాగ్యపురం, చిన్నూరు, కెల్లంపల్లి, అపిపాదీ, కాగజ్‌నగర్ సందర్శించాలని లోగడ నిర్ణయించుకున్న కార్యక్రమాన్ని ఆయన రద్దుచేసుకున్నారు. ఈ ప్రాంతాలలో ఆయన బెంగుళూరు నుండి తిరిగివచ్చిన తర్వాత అంటే నుండి 10 వ తేదీలోగా పర్యటిస్తారు.

మంత్రుల పర్యటనలు

మునిసిపల్ పరిపాలన, అటవీశాఖల మంత్రి శ్రీ ఎన్. వెంకటరామయ్యగారు ఏప్రిల్ 1న పడులభయ్యవరం, పేటూరు జాగారంలకు వెళ్ళారు. మరుసటిరోజు రామప్పదేవాలయం, మాధవపురం (కరీంనగర్ జిల్లా) సందర్శిస్తారు. వరంగల్లు మచిలీబజారులోని పాఠశాలలో బహుమతి ప్రదానం చేస్తారు ఏప్రిల్ 8న వరంగల్లులోని వాడేవల్లిలో ధర్మశాలకు పునాదిరాయి వేస్తారు. ఫిల్లర్ బెడ్స్‌లకు ప్రారంభోత్సవం చేస్తారు. ఏప్రిల్ 4న రాజధానికి తిరిగి వస్తారు.

* * *

ఆర్థిక పరిశ్రమల శాఖల మంత్రి డా. ఎం. చెన్నారెడ్డి ఏప్రిల్ 1న హైదరాబాదునుంచి బయలుదేరి సిరిసిల్ల వెళ్ళారు. అక్కడ రక్షిత మంచినీటి సరఫరాకు పునాదిరాయి వేస్తారు. తర్వాత బయలుదేరి హుజూరాబాదు వెళ్ళారు. మరుసటిరోజున ఉమ్మిడిశెట్టిలో కళాశాల దినోత్సవంలో పాల్గొంటారు ఆరోజు రాత్రి రాజధానికి తిరిగి వస్తారు

* * *

సహకార, మత్స్య శాఖల మంత్రి శ్రీ తోట రామస్వామి ఏప్రిల్ 8వ హైదరాబాదునుంచి బయలుదేరి చౌటుప్పల్ వెళ్ళారు. అక్కడ జరిగే సహకార సెమినార్‌లో పాల్గొంటారు. అదేరోజు రాత్రి రాజధానికి తిరిగి వస్తారు.

* * *

శాసనమండలి అధ్యక్షుని పర్యటన

ఆంధ్రప్రదేశ్ శాసనమండలి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ఏప్రిల్ 6వ తేదీన హైదరాబాదునుంచి బయలుదేరి విజయవాడ వెళ్ళారు. అ తర్వాత ఘంటసాలకు వెళ్ళారు. ఏప్రిల్ 11వ తేదీన రాజధానికి తిరిగి వస్తారు. అంచనా.

ఆవ్రో 748 విమానానికి బ్రిటన్‌లో ఎలెక్ట్రానిక్ పరికరాలు

లండన్, మార్చి 31

ఇండియాలో నిర్మించిన హాకర్ సిద్ధలీ ఆవ్రో 748 విమానాలలో మొదటిది వుడ్ ఫర్డ్ విమానాశ్రయానికి ఇటీవల వచ్చినది. లైసెన్సు పద్ధతిలో కాన్పూరులోని హిందుస్థాన్ ఎయిర్ క్రాఫ్ట్స్ లిమిటెడ్ శాలూకు కార్ఖానాలో నిర్మించిన ఈ విమానానికి ఎలెక్ట్రానిక్ పరికరాలను అమర్చే నిమిత్తం బ్రిటన్‌కు తీసుకువచ్చారు.

ఈ విమానాన్ని వుడ్ ఫర్డ్‌లో కొంత కాలం పరీక్షిస్తారు. అతరువాత కాన్పూరుకు వెళ్ళుతుంది. అటుతరువాత ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్ విమానాలలో చేర్చుతారని హాకర్ సిద్ధలీ సంస్థ ప్రతినిధి ఒకరు చెప్పారు.

హాకర్ సిద్ధలీ సంస్థ-భారత ప్రభుత్వాలమధ్య లైసెన్సు ఒప్పందంపై సంతకాలు 1959లో జరిగినవి. కాన్పూరులో నిర్మించిన ఆవ్రో 748 విమానాలు ఇప్పుడు భారత వైమానిక దళంలో పనిచేస్తున్నవి.

నిజామాబాదులో ఉచిత నేత్ర వైద్య శిబిరం మే నెలలో ఏర్పాట్లు

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, మార్చి 31

ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ నిజామాబాదు జిల్లా శాఖ సభ్యుల సమావేశం నిజామాబాదు కలెక్టర్ శ్రీ యం. ఎస్ విరరాఘవన్ అధ్యక్షతన జరిగింది.

వచ్చే మే నెలలో నిజామాబాదులో ఉచిత నేత్ర వైద్యచికిత్సా శిబిరాన్ని ఏర్పాటుచేయడానికి రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా శాఖ సమావేశం నిశ్చయించింది. శిబిరం నిర్వహణకు వలసిన ఏర్పాట్లు చేయడానికి సమావేశం ఉపసంఘాలను నియమించింది సమావేశంలో రాష్ట్ర రక్తనిధికేంద్ర అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బారాయణమూర్తి (హైదరాబాద్) ప్రసంగించారు.

చిన్నపరిశ్రమల ఎగ్జిబిషన్‌లో స్థానిక వస్తువులకే ప్రాధాన్యం

బహుమతి ప్రదానసభలో మంత్రి అప్పారావు సంతోషం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్ మార్చి 31

నిజామాబాదు పారిశ్రామిక ప్రదర్శనం ఆవరణలో ఇటీవల జరిగిన బహుమతి ప్రదానసభకు రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ ఎం ఆర్ అప్పారావు అధ్యక్షత వహిస్తూ చిన్నపరిశ్రమల ఎగ్జిబిషన్‌లో స్థానికంగా ఉత్పత్తి అయిన వస్తువులను ప్రదర్శనకు ఉంచడం అభినందనీయమని ప్రచారంలో పాల్గొనవలసిన్నారు చేతివృత్తులలో శిక్షణయివ్వడానికి ప్రభుత్వం ప్రతిపల్లెలోను పాలిటెక్నిక్‌లను ఏర్పాటుచేస్తున్నట్టు ఆయన తెలియ చేసారు ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రదర్శనగా నిర్వహిస్తున్నందుకు మంత్రి శ్రీ యం ఆర్ అప్పారావు ఎగ్జిబిషన్ కమిటీని అభినందిస్తూ ప్రతి సంవత్సరం ఇది ఏర్పాటు కాగలదని ఆశిస్తున్నామన్నారు

కాసాన మండలి అధ్యక్షుడు శ్రీ కొంటపల్లి హనుమంతరెడ్డి ఎగ్జిబిషన్‌లో అందరగా అలంకరించిన స్టాల్స్‌కు నిర్ణయించిన బహుమతి ప్రదానం చేసారు ఎగ్జిబిషన్ కమిటి జాయింట్ కన్వీనర్ శ్రీ ఎ లక్ష్మీరాజు కూడ సభలో మాట్లాడారు

రాష్ట్ర శాసనసభ నిర్వహణ పద్ధతికి ముఖ్యమంత్రి ప్రశంస

హైదరాబాద్ మార్చి 31 (పి టి ఐ)

ఉత్తమప్రజాస్వామిక సంప్రదాయాలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ శాసన సభ పనిచేయడంలో తన కార్యక్రమాలను కొనసాగిస్తున్నదనీ ఇందుకు తాము నిజంగా గర్విస్తున్నామని ముఖ్యమంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ చెప్పారు

హైకోర్టు న్యాయవాదుల సంఘం వార్షికోత్సవ సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ ప్రజాస్వామిక వ్యవస్థను సక్రమంగా పరిరక్షించడానికి శాసనసభ పరిపాలనా యంత్రాంగం, న్యాయ పరిపాలన శాఖల మధ్య పూర్తి సామరస్యం ముఖ్యమవసరమని చెప్పారు

ఈ మూడు విభాగాలలో సామరస్యం ఉండాలనీ, ఒక దానిని రక్షించవలసడానికి మరొకటి యత్నించరాదని ముఖ్యమంత్రి అన్నారు. న్యాయ పరిపాలన శాఖలో ప్రభుత్వ జోక్యం ఎంత మాత్రమూ లేదని ఇకముందుకూడా ఉండలేదని ముఖ్యమంత్రి చెప్పారు.

శాసన సభ్యులకు ఆర్థికమంత్రి విందు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31

రాష్ట్ర శాసన సభ 1966-67 సంవత్సరపు బడ్జెట్ ప్రతిపాదనలను ఆమోదించిన సందర్భాన్ని పురస్కరించుకొని ఆర్థిక మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి శాసన సభ్యులకు నేడు రవీంద్రభారతిలో విందుచేసారు.

గవర్నర్ శ్రీ పట్టంతానుపిళ్ళై ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి ఇతర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఉన్న తాధికారులు కూడా ఈ విందుకు హాజరైనారు.

అతర్వాత "చింతామణి" నాటక ప్రదర్శనం జరిగింది.

జన్మదినోత్సవ సభలో పండిత్ నరేంద్రజీకి ప్రశంసలు

హైదరాబాద్ మార్చి 31 ఎ ఎన్. ఎస్

ప్రముఖ ఆర్యసమాజ నాయకుడు పండిత్ నరేంద్రజీకి 75 వ జన్మదినోత్సవం నేడు జరిగింది ఈ సందర్భంగా జరిగిన సభలో శాసన సభ్యుడు శ్రీ సీతయ్య గుప్త హిందీ అర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ కృష్ణదత్ ప్రభృతులు నరేంద్రజీ సేవలను ప్రశంసిస్తూ ప్రసంగించారు.

నేత్రబ్యాంకు సంఘం ప్రారంభోత్సవం

హైదరాబాద్ మార్చి 31

ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి, 66 ఏప్రిల్ 9వ తేదీన ఉదయం 10 గంటలకు గాంధీభవన్ ఆడిటోరియంలో నేత్రబ్యాంకు సంఘానికి ప్రారంభోత్సవం చేస్తారు. ఆర్థికమంత్రి డా.ఎం చెన్నారెడ్డి యీ ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహిస్తారు. ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ వై. శివరామ్ ప్రసాద్ వైద్య పర్యవేక్షణ శాఖ డైరెక్టర్ డాక్టర్. ఎ.టి.ఎం అబ్దుల్ ఖాదర్ ప్రభృతులు ప్రసంగిస్తారు.

కేరళ ఉద్యోగుల జీతాల హెచ్చింపు

టిరువేంద్రం మార్చి 31 పి.టి.ఐ

కేరళ ప్రభుత్వ ఉద్యోగులకు నేడు జీతాలు పెంచారు జీతాల హెచ్చింపు ఫలితంగా 8 కోట్ల 81 లక్షల రూపాయలు అదనంగా ఖర్చు కాగలదని

"ఇకేఫ్" ప్రాంతంలో ఉమ్మడి యాజమాన్యాన పరిశ్రమల స్థాపన

న్యూఢిల్లీ మార్చి 31 (పిటిఐ)

"ఇకేఫ్" ప్రాంతంలో ఉమ్మడియాజమాన్యాన పెక్కు పరిశ్రమలు నెలకొనవున్నట్టు "ఇకేఫ్" ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ యూసూఫ్ నేడిక్కడ వెల్లడించారు.

ఈయా పారిశ్రామికాభివృద్ధిని దలిస్థాపన శాశ్వత ప్రాతిపదికపై ఈయా పారిశ్రామిక వ్యవహారాల నిర్వహణల ద్వారా ఉమ్మడి యాజమాన్యం కలిగిన పరిశ్రమల స్థాపన సుగమంకాగలదని ఆయన వివరించారు.

ఈయా పారిశ్రామికాభివృద్ధి మండలిని ఏర్పాటు చేయడంతో "ఇకేఫ్" పాత పారిశ్రామికాభివృద్ధి చరిత్రలో మూలాధ్యాయ ప్రారంభమైనదని ఆయన అన్నారు

ఉమ్మడి పరిశ్రమలలో సంపన్న దేశాలు, సమాన దేశాలు కూడా పాల్గొనగలవని యూసూఫ్ వివరించారు.

ఏప్రిల్ 10వ తేదీన పిసిసి అధ్యక్షుల సమావేశం ఏర్పాటు

న్యూఢిల్లీ మార్చి 31 పిటిఐ

ఇవరలో ఎన్నికల కార్యక్రమాన్ని గురించి ఎన్నికల నిర్వహణ గురించి చర్చలు జరిపేనిమిత్తం ఏప్రిల్ 10వ తేదీన ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుల సమావేశాన్ని కామరాజ్ ఏర్పాటు చేసారు.

ఆహారమంత్రి ఏర్పాటుచేస్తున్న సమావేశానికి హాజరయేందుకు ము

తుంగభద్ర ఎగువ కాలువ రెండవదశ నిర్మాణానికి అనుమతి

కేంద్ర ఇరిగేషన్ మంత్రి ఫక్రుద్దీన్ అహ్మద్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 31 (యు.ఎన్ ఐ)

తుంగభద్ర ఎగువ కాలువ త్రవ్వకం రెండవదశ కార్యక్రమానికి సాంకేతిక ఆమోదం లభించినట్లు కేంద్రవిద్యుచ్ఛక్తి నీటి వనరులశాఖ మంత్రి శ్రీ ఎఫ్. ఎ. అహ్మద్ తన శాఖకు సంబంధించినపార్లమెంటరీ సలహాసంఘ సభ్యులకు నిన్న వెల్లడించినట్లు తెలుస్తున్నది. కాలువ త్రవ్వకం రెండవదశ కార్యక్రమం అంచనా 996 కోట్ల 31 లక్షల రూపాయల మొత్తం ఖర్చుకాగలదని, ఈ కాలువ క్రింద రాష్ట్రంలో 1,32,400 యకరాలు, మైసూరు రాష్ట్రంలో 66600 యకరాలకు నీటివసతి లభించగలదని తెలుస్తున్నది. 21 కోట్ల రూపాయలకు మించి ఖర్చుఅయ్యేప్రాజెక్టులను జాతీయ ప్రాజెక్టులుగా గుర్తించి వాటిని నిర్మించే కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం స్వీకరించాలని కమిటీలోని సభ్యులలో కొందరు మాట్లాడారు. అంత రాష్ట్రీయ ప్రాజెక్టులకు జాతీయ స్థాయిని కల్పించే విషయాన్ని పరిశీలించవలసిన అవసరం ఉన్నదని మంత్రి అంగీకరించినట్లు తెలియవచ్చింది.

ఈ సమస్యను మంత్రిత్వశాఖ పరిశీలిస్తున్నట్లు కేంద్రమంత్రి శ్రీ అహ్మద్ చెప్పారు.

సర్వోదయ కార్యకర్త చెంగల్ రెడ్డి మృతి

హైదరాబాదు, మార్చి 31

ఆంధ్రదేశంలో భూదాన గ్రామదాన కార్యక్రమంలో నిమగ్నులై అపారమైన కృషిచేస్తున్న కడపజిల్లా ఆనందాశ్రమ మేనేజర్ ట్రస్టీ, ఆంధ్రప్రదేశ్ సర్వోదయమండలి సంయుక్త కార్యదర్శి శ్రీ వి. వీరబ్రహ్మం మరో కార్యకర్త శ్రీ చెంగల్ రెడ్డితో పాటు మార్చి 15వతేదీ రాత్రి జీపులో గ్రామదాన తుఫాను యాత్రకై తిరుపతి నుండి బయలుదేరి చంద్రగిరికి వెళ్లుతుండగా జీపులో ఆర్. టి. సి. బస్సు ఢీకొని ప్రమాదానికి గురి అయినారు. శ్రీ చెంగల్ రెడ్డి వెంటనే మరణించాడు. వీరబ్రహ్మం పనిపోగా వారికుడి చేతి ఎముకవిరిగి పోయింది. తిరుపతిలో వారికి చికిత్సజరుగుతున్నది. శ్రీ చెంగల్ రెడ్డి కోడూరువాస్తవ్యుడు. గత పదిహేండ్లనుండి కడపజిల్లా భూదాన గ్రామదాన కార్యక్రమంలో పాల్గొని పని చేస్తున్న యువకుడు. వారి భార్య బిడ్డ కూడా జీపులోనే ఉన్నారని, వారికి మాత్రం ప్రమాదం జరగలేదని తెలిసింది.

చంద్రంపేటలో హనుమాన్ దేవాలయం

నిరిసిల్ల, మార్చి 31

నిరిసిల్ల తాలూకా సుంకర్ల సంఘ కార్యదర్శి రంగయ్య ఆధ్వర్యాన చంద్రంపేటలో వెయ్యి రూపాయల ఖర్చుతో హనుమాన్ దేవాలయం నిర్మించారు.

సంగారెడ్డిలో కవి సన్మానం

(ఆంధ్రభూమి విలేకరి)

సంగారెడ్డి, మార్చి 30

మెదక్ జిల్లాలో సుప్రసిద్ధ తెలుగు కవులు, సాహిత్య పరిశోధకులు శ్రీ మఠం సిద్ధిపీరయ్య సన్మానసభ, స్థానిక జిల్లాకలెక్టరు శ్రీ జయరావు అధ్యక్షతన జరిగింది. శ్రీ ఆనందాచార్యులు, సదస్యులకు కవిని పరిచయంచేశారు. జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ జగపతిరావు విద్యాశాఖ తరపున కవికి మారు రూపాయలు బహూకరించారు. శ్రీ మఠం సిద్ధిపీరయ్య స్వీయకవితాగానం చేశారు.

జిల్లా ఆటల పోటీలలో ఉత్తీర్ణులైన స్థానికపాఠశాల విద్యార్థులకు వ్యాయామ శిక్షకుడు శ్రీ శివాగౌడ్ బహుమతులు ఇచ్చారు. జిల్లా సంగీత నాటక సదస్సు పక్షాన కూడా బహుమతులు పంచి పెట్టారు.

గొంగులూరులో బేసిక్ ట్రెయినింగ్ స్కూలు భవన ప్రారంభోత్సవం

ఓగిపేట, మార్చి 30

ఓగిపేట పంచాయతీసమితి పరిధిలోని గొంగులూరుగ్రామంలోని బేసిక్ ట్రెయినింగ్ స్కూలు భవనానికి శాసనమండలిసభ్యుడు శ్రీ ఎస్. లక్ష్మారెడ్డి ఇటీవల ప్రారంభోత్సవంచేసారు. ప్రారంభోత్సవసభకు సమితి అధ్యక్షుడు శ్రీ జె. లింగారెడ్డిఅధ్యక్షతవహించారు. సభలో వి. డి. వో. శ్రీ జి. యం. ఖాన్ మధ్యాహ్నభోజన పథకం ప్రాముఖ్యాన్ని వివరిస్తూ ప్రసంగించారు.

శ్రీయుతులు లింగారెడ్డి సంగారెడ్డి కూడ ప్రసంగించారు. గొంగులూరు గ్రామసర్పంచ్ శ్రీ చెన్నారెడ్డి వందన సమర్పణచేసారు. ఉపన్యాసాల అనంతరం, ఎస్. ఇ. వో. శ్రీ యం హనుమంతరావు ఫిలిమ్ ప్రదర్శనాన్ని ఏర్పాటు చేసారు.

పత్తికుంట పల్లెలో ఒకరి హత్య

నిరిసిల్ల, మార్చి 31

నిరిసిల్లతాలూకా గాలిపల్లిసమీపంలో గల పత్తికుంటపల్లె గ్రామంలో జరిగిన కొట్లాటలో రైతు కుటుంబానికి చెందిన ఒకరు చనిపోయారు. మరి ముగ్గురు గాయపడ్డారు. కరీంనగర్ జిల్లా పోలీసు అధికారులు కేసు రిజిష్టరుచేసి గాయపడిన వారిలో కొందరిని నిరిసిల్ల దవాఖానాలో చేర్చారు. నిందితులను అరెస్టు చేశారు.

శ్రీరామకథ బోధించిన అమూల్య జీవితసత్యాలను అనుసరించాలని ఉద్బోధ

మద్రాసు, మార్చి 30

శ్రీరామనవమి పర్వదినంగా శ్రీ స్వామి కేశవయ్యజీ ఒక సందేశాన్నిస్తూ పరమ పవిత్రమైన యీ పుణ్యదినాన శ్రీ రామ కథ బోధించిన అమూల్య జీవిత సత్యాలను, గుణపాఠాలను జ్ఞప్తికి తెచ్చుకొని మన నిత్యజీవితాలలో అనుసరింపచేసుకొనుటకు దీక్షతో కృషి చేయాలని విజ్ఞప్తిచేసారు.

శ్రీ సీతారామచంద్రులు దివ్య అవతారం మూర్తులై జన్మించినప్పటికీ, ఆదర్శ జీవితాన్ని చెరపి, జీవితంలోని ఒడుదుడుకులన్నిటిని అనుభవించి, ఎట్టి క్లిష్ట పరిస్థితులలోను ఈమన్మాత్రం చలిచక ఆకస్మిక పరిస్థితులను చిత్తస్థైర్యంతో ఎదుర్కొన్నారు. ప్రశాంత మనస్కులై సత్యధర్మనిరతిని పరిత్యజించక సన్మార్గవర్తులై లోకానికి ఆదర్శమార్గాన్ని చూపించారు.

శ్రీరామచంద్రుని జీవితాన్ని లౌకిక యుగంలో అంధకారంలో తడుముకొంటున్న మనం ఆదర్శవంతం చేసుకోవాలని స్వామి కేశవయ్యజీ ఉద్బోధించారు.

స్వామి కేశవయ్యజీ తన సందేశంలో ఇంకా ఇలా అన్నారు:

"నేటి భౌతిక ప్రపంచంలో లోకకల్యాణానికై ఆధ్యాత్మిక మహోత్సాహంతో శ్రీ సాయిబాబా తమ జీవిత కాలంలో శ్రీరామనవమిని జరిపించారు శ్రీ సాయిబాబా జీవిత కాలంనుండిపిల్లలాని ముస్లిములు 'చందనోత్సవము' హిందువులు 'శ్రీరామనవమిని' పరస్పర సహకారసద్భావములతో ఎటేటా జరుపుకొంటుండేవారు. ఒకే ప్రాచీన సంస్కృతీ సంప్రదాయాలకు వారసులైన హిందూ మహమ్మదీయులు సంపూర్ణ సద్భావ సమన్వయాలతో మహోన్నత ఆదర్శాన్ని నిరూపించినారు.

"శ్రీరామచరితమును మననం చేసుకోవడానికి శ్రీ సీతారాముల కీర్తించుచూ ఈపర్వదినాన భజనలు ఆధ్యాత్మిక కథాకాలక్షేపములు జరపబడుతున్నవి. మానవాళికి శ్రీరామచంద్రుడు చూపించిన ఆదర్శాలకు మన జీవితాలను అంకితం చేయడమే అత్యంత ప్రాముఖ్యం ఇదే భుక్తికీ, ముక్తికీ తరుణోపాయం,

"శ్రీ సీతారాముని అడుగుజాడలనే అనేకమంది మహర్షులు, ప్రవక్తలు అనుసరించినారు. మన ప్రజలు కలియుగ అవతారపురుషుడుగా ప్రస్తుతించే మహాత్మాగాంధీకి రామనామమే తారక మంత్రమైనది. శ్రీ రాముని జీవితమే గాంధీజీ జీవిత విధాన నిరతికి అనుపరణీయమైనది. మహాత్ముని ఆదర్శ ప్రభుత్వ దృక్పథం 'రామరాజ్య' మైనది.

"నేటి యావత్ప్రపంచం జీవితయాతనల సంఘర్షణలతో, అశాంతిక పోటీలతో, అసహిష్ణత కలయికలతో, కితకిత స్పర్థలతో నిండివుంది. ప్రజల భోగలాలసా అధికార వ్యామోహాలతో అంధులై పోతున్నారు. అవినీతికి సీమాత్రం వెరవడంలేదు. అవినీతి ప్రవర్తన అనేదేనేటి కాలామగుణ్యమైన ఆచారంగా మారినట్లు కనుపిస్తున్నది.

"నేటి మానవులు మహోదాత్తమైన జీవిత విలువలను మన దేశ ఆధ్యాత్మిక సంప్రదాయాలను విస్మరించి అశాశ్వతము క్షణభంగురమైన ఆడంబర విషయ భోగములనే కోరుతున్నట్లు కనిపిస్తున్నది, అందుకనే మన రాష్ట్ర పతి డాక్టరు రాధాకృష్ణన్, జీవిత పరమార్థములగు ధర్మార్థ కామమోక్షాది చతుర్విధ పురుషార్థాలను విస్మరించరాదని దేశీయులకు విశాలంలో పెచ్చరిక చేసారు. ఈ సంవత్సరం రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో శ్రీ రాధాకృష్ణ పండితుని ఈ క్రింది ప్రసంగ భాగాలు గమనార్హములు

మానవుని స్థితిగతులను అభివృద్ధిపరచినప్పటికి, అతని అంతరంగిక జీవితాన్ని ఎంతమాత్రం అలక్ష్యం చేయరాదు మానవుడే పరిణామంచెందాలి అతనిలోని అంతర్గతిశాంతి నిరంకుశ ప్రవృత్తియే అతని ముఖ్యశత్రువు

మనం కోర్కెలను పెంచుకొంటూ జీవితాశయములకు స్వస్తి చెప్పుచున్నాము. హృదయాంతర్గతమైన ప్రేమ మృగ్యమై పోతున్నది సత్యులలో ఈ ప్రేమగాఢమై, విస్తృతంగా విస్తరించవలసివుంది

జటిలమైన నేటి ప్రపంచ పరిస్థితులు జిజ్ఞాసగల మానవులనువ్యాకులపరుస్తున్నాయి ఈ అగాధపు టంచునసనిలబడి, మనం భయకంపితులమవుతున్నాము ఒకగొప్ప మార్పురాకతప్పదు. ఐతే ఈ మార్పుఅనేదినుబనంపదలకు దారిచూపే పురోగమనానికా లేక రాక్షసత్వానికి తోవతీసే సత్వానికా అనేది శాస్త్రసాంకేతిక విజ్ఞానం సాధించిన విజయాలను సద్వినియోగం చేసుకోడంపై ఆధారపడి వుంటుంది.

"సోదర మానవులందరికీ సర్వభూతాలకోటికీ సమభావంతో సేవజేయుటకు తద్వారా శాశ్వతానందాన్ని అనుభవించేందుకు ఈ పర్వదినాన శ్రీ సాయిబాబా బోధించిన ఆధ్యాత్మిక బోధనలను సంస్మరించుకొని ధన్యులమవుదాం!!"

కొత్తపేట నియోజకవర్గంలో ప్రచారానికి జనసంఘ్ సన్నాహాలు

కొత్తపేట, మార్చి 30

కాన్పెంట్ ప్రకటనకు నిరసనగా కొత్తపేటలో ఇటీవల జరిగిన జనసంఘ్ బహిరంగసభలో కేంద్రవిభాగ్ కార్యదర్శి శ్రీ "కొమరగిరి" మాట్లాడుతూ కాశ్మీరులోని కీలకస్థావరాలను పాకిస్తాన్‌కు అప్పగించి 1949 స్థాయికి సైన్యాల తగ్గించటానికి అంగీకరించడం ద్వారా కాశ్మీరుమీద మనహక్కును కొంతవరకుఒదలుకున్నట్లయినదన్నారు.

సభకుమండలి అధ్యక్షులు శ్రీతణుకు భాస్కరరావు అధ్యక్షత వహించారు సభలో జిల్లాకార్యదర్శి శ్రీ "వారణాశి" మాట్లాడుతూ కాంగ్రెసు అశక్తి దౌర్జన్యాలకు లొంగి పంజాబీ సూబాను అంగీకరించి జాతీయ సమైక్యతకు భంగంచేసిందన్నారు

మండలి కార్యదర్శి శ్రీ "భమిడిపాటి" వందనసమర్పణ చేశారు.

అంతకుపూర్వం జరిగిన మండల సర్వసభ్య సమావేశములోకొత్తపేట నియోజకవర్గంలోని అన్నిగ్రామాలలో జనసంఘ్‌ప్రచారాన్ని చేయాలని నిర్ణయించి ప్రచారదళాలను ఏర్పాటుచేశారు,

మహిళావిభాగ్ తరపునకూడా ఒక ప్రచారదళం ఏర్పాటుఅయింది.

సగరంలోనేడు

బన్సీలాల్ పేటలోని రోటరీకమ్యూనిటీ హాలులో సాయంత్రం 6 గంటలకు శ్రీ శిష్టా సుబ్బారావు రామనామ మహిమ గురించి ప్రసంగిస్తారు. రాత్రి 8 గంటల నుండి 10-30ల వరకు శ్రీకృష్ణరాయ భారం హరికథాకాలక్షేపం జరుగుతుంది. కథకులు శ్రీ డి. వెంకటశాస్త్రి భాగవతార్.

* * *

ముషీరాబాద్‌లోని శ్రీరామనవమి మందిరిలో రాత్రి 8 గంటలకు భజన కార్యక్రమం 9-30లకు హరికథా కాలక్షేపం జరుగుతాయి.

* * *

సీతాఫల్ మండిలోని శ్రీ బాలభక్త భజనసమాజం ఆధ్వర్యాన సర్వాలైన శ్రీ సీతారామ కళ్యాణ మండపం వద్ద రాత్రి 8-30లకు లవకుశహరికథాకాలక్షేపం జరుగుతుంది. కథకులు శ్రీపాలకమూరి భాగవతభూషణ భాగవతార్ సీతాఫల్ మండి శ్రీ సీతారామనగర్ లో శ్రీ సీతారామ కల్యాణ మండపంలో సాయంత్రం స్వామివారికి కుంకుమ పూజజరుగుతుంది. రాత్రిలుప్రకథకాలక్షేపం జరుగుతుంది.

* * *

జనరల్ బజారులోని శ్రీరామనవమి మందిరిలో ఉదయం వేదపారాయణ శ్రీమద్రామాయణ పురాణ శ్రవణము సాయంత్రం లలిత సంగీత కార్యక్రమం రాత్రి 9 గంటలకు కర్ణ చరిత్ర బుర్రకథ జరుగుతాయి.

* * *

రైఫిల్ రేంజి రైల్వే కాలనీలో ఉదయం 10 గంటలకు సత్యనారాయణ సామ్యవారి వ్రతము. సాయంత్రం 7 గంటలకు కీర్తనలు అన్నదానము జరుగుతాయి.

తిరువూరువద్ద ఆర్. టి. సి. బస్సు బోల్తాపడిన సంఘటన

29 మందికి గాయాలు

ఒకరి మరణం

హైదరాబాద్ మార్చి 31

కృష్ణా జిల్లాలోని తిరువూరువద్ద ఆర్. టి. సి బస్సు ఒక చెట్టుకు ఢీకొని బోల్తాపడిన దుస్సంఘటనలో 29మంది గాయపడ్డారు. ఒక ప్రయాణికుడు మరణించాడని ఆ బస్సులో ప్రయాణం చేసిన ఒక ప్రయాణికుడు చెప్పినట్టు పోలీసు కేంద్ర కార్యాలయానికి చేరిన సమాచారంవల్ల తెలుస్తోంది ఆ బస్సు నిన్నటి ఉదయం గుడివాడనుండి బయలుదేరి భద్రాచలం వెడుతూండగా కండక్టరు స్టీరింగువద్ద ఉన్నట్టు చెప్పారు

బస్సు భద్రాచలం వెడుతూండగా కండక్టరు స్టీరింగువద్ద ఉన్నట్టు చెప్పారు

విజయవాడ టెలిఫోన్ వాడకందార్ల సభ

విజయవాడ మార్చి 30

మెడికల్ అసోసియేషన్ హాలులో విజయవాడ పట్టణ టెలిఫోన్ వాడకందార్ల సమావేశం జరిగినది.

సమావేశానికి శ్రీ జాస్తి నారాయణరావు అధ్యక్షత వహించారు.

విజయవాడ టెలిఫోన్ చందాదార్ల సంఘాన్ని యేర్పాటు చేయడానికి నిర్ణయించి శ్రీమాన్ పూర్ణచంద్రరావును ఆ సంఘానికి కన్వీనరుగా నియమించడమైనది

ఈ మధ్య సవరించిన టెలిఫోన్ ట్రంక్, లోకల్ కాల్సురేట్లు భారాయెక్కువని యీ మహాసభ తన అభిప్రాయ పడుతూ వెంటనే పాత రేట్లుకు మార్పుచేయమని కోరడమైనది

విజయవాడ ఎక్స్ఛేంజి ఆటోమాటిక్ అయ్యేవాటి నుంచి యీ పట్టణానికి చుట్టూ 20కిలోమీటర్లదూరంలోఉంటూ యీ పట్టణంతో నిత్యం నిన్నిహితసంబంధం కలిగివుంటున్నకంకిపాడు గన్నవరం, కొండవల్లి ఎక్స్ఛేంజీలను కూడా విజయవాడకులోకల్ యేరియాగా నిర్ణయించి డైరెక్టు డయలింగు సౌకర్యం ఏర్పాటు చేయవలసినదిగా కోరడమైనది.

విజయవాడ ఎక్స్ఛేంజిలో ప్రస్తుతం ఉన్న అమర్యాద, అసమర్థతలపట్ల ఈసభ వారు తీవ్రాందోళన వ్యక్తపరుస్తూ, పరిస్థితులను వెంటనే చక్కబరచునట్లుగా అధికారులను కోరడమైనది

నల్లగొండ జిల్లా జనసంఘ కార్యవర్గం ఎన్నికలు

(ఆంధ్రభూమి విలేకరి)

భువనగిరి, మార్చి 30

నల్లగొండ జిల్లా జనసంఘ కార్యకర్తలు ఈనెల 18వ తేదీన సూర్యాపేట పట్టణంలో సమావేశమై ఈ క్రింది వారితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

శ్రీ జి మధుసూదన్ రెడ్డి, అధ్యక్షులు, శ్రీ జి ఆదినారాయణ ఉపాధ్యక్షులు. శ్రీ గుండవరపు సత్యనారాయణ కార్యదర్శి, శ్రీ వి. రామమోహన్ రెడ్డి సహాయ కార్యదర్శి శ్రీ సి విశ్వనాథం కోశాధికారి పిరుశాక మరో 14మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

మనిషి అవసరంలేని టెలిఫోన్ ఎక్స్ఛేంజి

లండన్, మార్చి 31

వర్తమాన దేశాలకు ఎక్కువగా ఉపయోగపడే ఎలెక్ట్రానిక్ టెలిఫోన్ ఎక్స్ఛేంజిని లండన్‌లో ఒక సంస్థ నిర్మించినది. మనిషి అవసరం లేకుండా పనిచేస్తుంది. రకరకాల టెలిఫోన్ వినియోగదారులకూ ఉపయోగపడుతుంది.

"రెక్స్" (రేడ్ ఎలెక్ట్రానిక్ ఎక్స్ఛేంజ్) అని దీనిపేరు. దీనిని అమర్చడానికి ఇప్పుడు వాడుకలో ఉన్న విద్యుత్ యంత్రాల పద్ధతికంటే ఎక్కువ ఖర్చుకాదు. నిర్వహణ ఖర్చు చాలా తక్కువ.

ఇంతవరకూ 10,000 టెలిఫోన్ కాంటాక్టర్లకు మాత్రమే ఉపయోగపడే పోటులో యీ కొత్త పద్ధతితో 20,000 నుండి 80,000 టెలిఫోన్ కాంటాక్టర్లకు ఉపయోగపడే ఎక్స్ఛేంజిని చౌకలోఅమర్చవచ్చు. కమ్ప్యూటర్ పద్ధతిలో పనిచేస్తుంది. కనుక టెలిఫోన్ మార్గంలో వచ్చేలోపాలు ఎప్పటికప్పుడు తెలుస్తవి. సరిచేయడం చాలా సులభమవుతుంది. టెలిఫోన్‌లలో కలిపే పని మామూలు పద్ధతిలోకంటె చాలా త్వరగా జరుగుతుంది ఈ పద్ధతిలో.

రెండు ప్రతికూలవర్గాల మధ్య సంఘర్షణ

ఒకరి మృతి, ఇద్దరికి గాయాలు

హైదరాబాద్, మార్చి 31

కర్నూలు జిల్లాలోని మార్కాపూర్‌కు వెడుతున్న రెండు ప్రతికూలవర్గాల వారు నిన్న సాయంత్రం పరస్పర సంఘర్షణకు తలపడిన సంఘటనలో ఒకరు మరణించారని, ఇద్దరు గాయపడ్డారని నేడు రాజధానీ నగరానికి చేరినఅధికార రిపోర్టువల్ల తెలుస్తుంది ఈ సంఘర్షణలో కర్రలు, ఆయుధాలు ఉపయోగించినట్టు తెలుస్తుంది.

ఈ సంఘటన జరిపిన తరువాత దాడి జరిపినవారు పారిపోయారు అటు తరువాత గాయపడ్డవారిని చికిత్స నిమిత్తం సమీపంలోని హాస్పిటల్ లో చేర్చారు.

భారత వ్యతిరేక ప్రచారం మానవలసిందిగాపాకిస్తాన్‌కు సోవియట్ ప్రభుత్వ హితవు

న్యూఢిల్లీ, మార్చి 31 (యు ఎన్. ఐ)

పాకిస్తాన్ నాయకులు కొందరు ఇటీవల భారత వ్యతిరేక ప్రచారం సాగిస్తుండడం పట్ల సోవియట్ యూనియన్ ఆందోళన వ్యక్తిపరచినట్టు తెలుస్తున్నది

భారత దేశంపై దుష్ప్రచారం పోయడం తాష్కెంట్ ఒప్పందం లోని సమస్యాత్మకానికి విరుద్ధమని పాక్ నాయకులకు మాస్కో హెచ్చరిక చేసినట్టు తెలుస్తున్నది

తాష్కెంట్ ఒప్పందం రీత్యా నిండిపోతున్న స్నేహ వాతావరణానికి